ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 26, ఆగష్టు 2024 16 పేజీలు



# ముకుందా.. ముకుందా..

## నేడు కృష్ణాష్టమి



ఖమ్మంకల్చరల్ ఆగస్టు25 ప్రభాతవార్త: సృష్టికర్త అయిన మహావిష్ణువు బ్రహాండాన్ని ఉద్ధరించడానికి శ్రీకృష్ణుడిగా జన్మించిన కృష్ణ జన్మాష్ఠమిని" కృష్ణాష్టమి" "గోకులాష్టమి"అని పిలుస్తారు. ఉట్లపండుగ అని కూడా పిలువబడే శ్రీకృష్ణాజన్మాష్టామి గురించి తొలి తెలుగు వాగ్గేయ కారుడు తాళ్ళపాక అన్నమాచార్యుడు ఒక కీర్తనలో సెలవిచ్చారు. ద్వాపర యుగంలో శ్రీముఖ నామ సంవత్సరంలో శ్రావణ మాసంలో బహళ అష్టమి నాడు అర్ధ రాత్రి రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణ జననం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి.

9 లో..


# గోదారి మిస్టరి

- నదీ గర్భంలో ఇంకిపోతున్న జలనిధులు
- తెలంగాణా-ఆంధ్రా సరిహద్దులో వింత
- కొయిదా-పోలవరం డ్యాంల మధ్యన భారీ ప్రవాహ వ్యత్యాసం
- రోజుకి ఏకంగా 28 టిఎంసిలు అదృశ్యమట
- కేంద్రజలవనరుల సంఘం ఆందోళన పడుతున్నట్లు వార్తలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

పుష్కలమైన జలనిధులను తెలుగురాష్ట్రాలవైపు పారిస్తున్న నిండు గోదారిలో నిత్యం పెద్దఎత్తున నీరు భూమిలోకి ఇంకిపోతున్నట్లు తాజా సిడబ్ల్యుసి నివేదికలు వెల్లడించినట్లు అనేక వార్తా ఛానళ్ళు ఆదివారం చెప్పడం ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. గడచిన 29 ఏళ్ళలో నదీ ప్రవాహ అధ్యయనాన్ని విశ్లేషించడం ద్వారా ఈ ఆసక్తికర పర్యవసానం బయటపడిందంటున్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్ పూర్తయితే రోజుకి 50లక్షల క్యూసెక్స్ వరదనీరు స్పిల్‌వే మీదనుంచి సముద్రంలో కలిసిపోతుందనేది మనందరికీ తెలిసిందే. ఇంత నీటి సామర్థ్యంగల గోదావరి నీరు పెద్దఎత్తున భూపొరల్లోకి

2వ పేజీలో...



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేధిస్తున్న మందుల కొరత

- -ఫీల్డ్ సిబ్బంది వద్ద మందులు లేకపోవడంతో ఆసుపత్రులకు క్యూకడుతున్న రోగులు
- -ఇదే అదునుగా ప్రజల సొమ్ము దోచుకుంటున్న మందుల షాపు యజమానులు

8 లో..

## సీతారామ కాలువలో పడి

# ఇద్దరు మృతి

మృతులు కొత్తగూడెం వాసులు

చేపలు పట్టేందుకు వెళ్ళి మృత్యు ఒడిలోకి







2వ పేజీలో...

# పోలీస్ సబ్ డివిజన్‌గా మధిర

3 లో..

- నియోజకవర్గ మండలాల పిఎస్‌లు పరిధిలోకి
- రెవెన్యూ డివిజన్ ఏర్పాటు దిశగా అడుగులు
- 'డిప్యూటీసిఎం' హామీల అమలులో మరో అడుగు

మధిర, ప్రభాతవార్త : మధిర శాసనసభ్యుడు, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలలో బాగంగా మధిర నియోజకవర్గం గత వైభవాన్ని సంతరించుకునే దిశగా చర్యలకు ఆయన శ్రీకారం చుట్టారు.



# రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి

**ఏఐపికె నాయకులు**

**సత్తుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపికెఎస్) డివిజన్ కార్యదర్శి ఒగ్గు నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రామచంద్రయ్య భవన్‌లో ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. రెండు లక్షల రుణమాఫీ , రైతు బరోసా, ఎకరాకు రెండు విడుతలుగా రూ. 1500 ఇస్తామని హామీ ఇవ్వడంతోపాటు సబ్సీడిపై వ్యవసాయ పరికరాలు, యంత్రాలు ఇస్తామని హామీ ఇచ్చిందని ఈ హామీలన్నీ నమ్మి తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ ( పభుత్వంను గెలిపించిందని అన్నారు. ఈ హామీలన్నీ పూర్తి స్థాయిలో అమలు చేయకుండా తప్పుడు లెక్కలు చూపి రైతులను మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం రుణమాఫీ 38 లక్షల 37,840 మంది రైతులకు రుణమాఫీ చేశామని ప్రకటించారు. కానీ ఇంకా 15 లక్షల 98 మంది రైతులకు రుణాలు మాఫీ కావాల్సి వుందని అన్నారు. రైతు రుణమాఫీకి రూ. 26000 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించారని కానీ, రూ. 31 కోట్లు రుణమాఫీకి అవసరం అవుతాయని వారు లెక్కలు చెబుతున్నాయని అన్నారు. వారు చెప్పిన లెక్కల ప్రకారం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఇంకా 13వేలకోట్లు అవసరం ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 28న ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగ ప్రసాద్, నడుకుదురు భాస్కర్, విశ్వనాథం, ఆదాం తదితరులు పాల్గొన్నారు.





# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**కొత్తగూడెం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయల్దేరి 10.30 గంటలకు పాల్వంచకు చేరుకున్నారు. పాల్వంచలో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్‌ను ఆయన ప్రారంభిసానతరు. అక్కడి నుంచి 11 గంటలకు బయల్దేరి 11.30 గంటలకు కొత్తగూడెం మున్సిపాలిటీకి చేరుకున్నారు. మేదరబస్తీలో జరిగే ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయల్దేరి ఖమ్మంకు వెళ్తారు.

# టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణా తరగతులు



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు హైదరాబాద్‌లోని బోరబండలో ఉన్న సెంటర్ ఫర్ దళిత స్టడీస్‌లో రెండు రోజులా శిక్షణా తరగతులు శని, ఆదివారాలు జరిగాయి. ఈ తరగతుల్లో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర ప్రస్తుత రాజకీయ ఆర్థిక, సామాజిక స్థితిగతులను, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల అవగాహన, పరిష్కార మార్గాలు గురించి మేధావులైన ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ శాంత సిన్హా, వీక్షణం పత్రిక ఎడిటర్ వేణుగోపాల్, ఎంవీ ఫౌండేషనన వెంకటరెడ్డిలు



వివిధ రంగాల ప్రముఖులు వివరించారు. ఈ శిక్షణా తరగతుల్లో జిల్లాకు చెందిన రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, బరగడి దేవదానం, తిప్పనసిద్దులు, పంపన శివప్రసాద్, సూరకంటి ప్రభాకర్‌రెడ్డి, కుడికాల ఆంజనేయులు, మూల నాగిరెడ్డి, పూనెం ప్రదీప్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# గోదారి మిస్టరి

(మొదటి పేజీ తరువాయి..)

ఇంకిపోతున్నదనే తాజా వార్త ఆందోళన కలిగిస్తున్నది. వేలేరుపాడు మండలం కొయిదా (ఇది 2014 దాకా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నది) వరకూ నదీ ప్రవాహం సజావుగానే ఉన్నదని, అక్కడినుంచి పోలవరం ప్రాజెక్ట్‌కి చేరడానికి ఈమధ్యలో ఉండే 52 కిలోమీటర్ల నిడివిలో ఎక్కడో ఏదో పెను మార్పులు చోటుచేసుకుంటున్నట్లు జలవనరుల సంఘం తన తాజా డిపిఆర్‌లో ప్రకటించినట్లు తెలుస్తున్నది. అదేంటంటే కొయిదా పాయింట్‌నుంచి పోలవరం కు నది చేరుకునే లోపల ఏకంగా రోజుకి "28 టిఎంసిల జలనిధులు" అదృశ్యమవుతున్నాయట. ఇది చిన్న విషయం కాదు. అసలు పోలవరం రిజర్వాయర్ మొత్తం నీటి నిల్వసామర్థ్యం "194టిఎంసిలు" కాగా ఇందులో 28 టిఎంసిలు మాయమైపోతుంటే రేపొద్దున్న ప్రాజెక్ట్ సేవలకు ఈ పర్యవసానాలు విఘ్నాలు కలిగిస్తాయా అనే అనుమానాలు ఇప్పటినుంచే మొదలయ్యాయి. నదిలో ప్రవహిస్తున్న నీటిని "క్యూసెక్కుల్లోను"..రిజర్వాయర్లలో నిల్వఉన్న నీటిని "టిఎంసిల్లోను" లెక్కిస్తారనే విషయం తెలిసిందే. కాగా ఈ 52 కిలోమీటర్ల ప్రాంతంలో ఏం జరుగుతున్నదో అంతుపట్టక హైలెవెల్ నీటి నిపుణులు తలలు పట్టుకుంటున్నారట. 28 టిఎంసిలంటే 8లక్షల క్యూసెక్కుల గోదారి నీరు మాయమౌతున్నదని చెబుతున్నారు. వీళ్ళు దీనికి సంబంధించి పూర్వపు అధ్యయనాన్ని కూడా వెల్లడించారట. 1983 ఆగష్టు 15 న కొయిదా వద్ద గోదావరి సామర్థ్యం 58వేల616 క్యూసెక్కులు కాగా.,పోలవరం చేరేసరికి 52 కిలోమీటర్ల ప్రయాణానంతరం అది 40వేల176 క్యూసెక్కులకు పడిపోయిందని, అంటే 18వేల పైచిలుకు క్యూసెక్కులంటే అది ఇంచుమించు 200 టిఎంసిలు గా ఉన్నదని నివేదికల్లో వెల్లడించారు. అలానే 1986 సంవత్సరం ఆగష్టు 15న కొయిదా వద్ద 1552 టిఎంసిల ప్రవాహం నమోదుకాగా, అది పోలవరం వద్ద 1345 టిఎంసిలకు తగ్గిపోయింది. ఈ 52 కిలోమీటర్ల మధ్యన ఎక్కడా గోదావరి నదిమీద ఎలాంటి ఎత్తిపోతల పథకాలు లేవు. మరి ఈ నీరు ఏమైపోతున్నది. ఇదే ఇప్పుడు జాతీయస్థాయిలో సంబంధిత నిపుణులను పట్టిపీడిస్తున్న ప్రశ్న అంటున్నారు. ఈమధ్యలో నదీగర్భంలోని ఏదేని పర్యవసానాలు ఇంత పెద్ద మొత్తంలో నీటిని భూపొరల్లోకి తీసుకుపోతున్నాయేమోననే అనుమానాలు బలపడుతున్నాయి. దీనిపై జాతీయ స్థాయిలో అధ్యయనాలకు శ్రీకారం చుడుతున్నారట. ఎందుకంటే ఈ సమస్యకు కారణాన్ని కనిపెట్టకుంటే పోలవరం రిజర్వాయర్‌లో నీటి నిల్వసామర్థ్యం మీద కూడా ఈ ప్రభావం పడుతుందని ఆందోళన పడుతున్నారు.

# సీతారామ కాలువలో పడి ఇద్దరు మృతి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



చేపలు పట్టేందుకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. ఈ విషయంపై బూర్గంపహాడ్ ఎస్సై ఈ.రాజేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామ శివారు నందుసీతారామ ప్రాజెక్టు కాలువలో ఆదివారం తెల్లవారుజామున ఇద్దరు వ్యక్తులు చేపలు పట్టేందుకు రావడం జరిగిందన్నారు. ఈ క్రమంలో చేపలు పడుతుండగా ఒకరు కాలువలో పడగా, అతన్ని రక్షించడానికి ఇంకొకరు వెళ్ళి ఇద్దరూ కాలువలో పడి మృతి చెందడం జరిగిందన్నారు. కొత్తగూడెంలోని గాంధీనగర్‌కు చెందిన జమీరుద్దీన్‌కు మెకినిక్ భార్య షాహెన్, ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉండగా, తెనాలికి చెందిన షేక్ రియాజ్‌కు తల్లి పర్వాన్, తండ్రి కరిమిల్ ఉన్నారు. ఈ సంఘటన పై స్థానికులు ద్వారా సమాచారం రావడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్, ఎస్సై ఈ.రాజేష్‌లు తమ సిబ్బందితో చేరుకుని సీతారామ ప్రాజెక్టు కాలువలో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టి, మృతదేహాలను వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నిధుల లేమితో గ్రామ పంచాయతీలు విలవిల

## గ్రాంట్ విడుదల చేయని ప్రభుత్వాలు

## 8నెలలుగా రాష్ట్రం, 6నెలలుగా కేంద్రం

## అగమ్య గోచరంగా పంచాయితీల నిర్వహణ

## వేసవిలో మరింత ప్రభావం చూపుతున్న నిధుల లేమి




కారేపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త : అభివృద్ధి నిధులు విడుదల కాకపోవడంతో నేడు గ్రామ పంచాయితీల పరిస్థితి దుర్భరంగా మారింది. పంచాయితీ సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడంతో పాటు చిన్న పనులకు సైతం పైకం లేక ప్రభుత్వ నిదుల కోసం నిరీక్షిస్తున్న తీరు. ప్రభుత్వం మారితే ప్రజల జీవితాలు బాగుపడతాయని తమ ఊర్లు అభివృద్ధి చెందుతాయని ఆశించి భంగపడటం సగటు మనిషికి షరా మామూలు అయ్యింది. గత ప్రభుత్వం పనిచేయలేదనే వ్యతిరేకతతో ప్రజలు మరొక పార్టీకి అధికారాన్ని కట్టబెడితే ఈ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తుండటం గమనార్హం. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అనే నినాదంతో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి ప్రతి నెల నిధ/లను కేటాయిస్తూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం సైతం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులను గ్రామాలకు విడుదల చేస్తాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల కోసం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా నిదుల విడుదల ప్రారంభించింది. మొదట్లో బాగానే ఉన్నా సుమారు గత 8నెలల నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావడం ఆగిపోయాయి. దీంతో పాటుగా కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సైతం సుమారు 5నెలలుగా పంచాయితీలకు జమ కావడం లేదు. గత 8నెలల్లో కేవలం ఒక నెల మాత్రమే పంచాయితీల ఖాతాకు రాష్ట్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపధికన నగదును జమ చేసింది. ఇలా నిధుల లేమితో పంచాయితీల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిపోయింది. గ్రామాలలో ఏ చిన్న పని చేయాలన్నా డబ్బుతోనే ముడిపడి ఉంటుంది. 5నెలల నుంచి పంచాయితీలో పనిచేసే మల్టీపర్సన్ సిబ్బందికి జీతాలు సైతం ఇవ్వకుండానే పంచాయితీ కార్యదర్శులు నెట్టుకొస్తూ పనులు చేయిస్తున్నారు. ఒకవైపు ఉన్నతాధికారుల ఆదేశాలు, మరొకవైపు స్థానిక గ్రామ ప్రజలు, రాజకీయ ప్రతినికధుల నుంచి ఒత్తిళ్ళతో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యదర్శులు మానసిక వేదనకు గురవుతున్నారు. నిద/ల లేమితో పనులు చేయించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడమే కాకుండా పంచాయితీ సిబ్బందిని పనిచేయించడం కత్తి మీద సాముల తయారైంది. ఒక గ్రామ పంచాయితీలో నెలవారీ నిధులతో సిబ్బంది జీతాలు, ట్రాక్టర్ ఈఎంఐలు, వాటి నిర్వహణ, ఇతర పారిశుద్ధ్య కార్యక్రమాలు విద్యుత్ బిల్లులు లాంటి ఎన్నో అంశాలు ముడిపడి ఉంటాయి. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు సుమారు 8నెలల నుంచి జమ కాకపోయినా కేంద్రం నిధ/లు రావడంతో ఇప్పటివరకు పంచాయితీలు కాలం గడుపుకుంటూ వచ్చాయి. సుమారు గత 5నెలల నుంచి కేంద్రం నిధులు సైతం జమ కాకపోవడంతో పంచాయితీలలో ట్రాక్టర్ ఈఎంఐలు కట్టలేక, పంచాయితీ సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. చిన్న పంచాయితీలకు నిధ/లలేమి సమస్య పెద్దగా ఇబ్బంది పెట్టకపోయినా పెద్ద పంచాయితీలు మాత్రం నిధ/లు లేమి భారీన పడి నిదులో రామచంద్ర అంటూ ఎదురుచూస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 4నెలలు గడుస్తున్నా పంచాయితీల నిధులు మాత్రం విడుదల చేయలేదు. పంచాఇయతీ కార్యదరునఉశల జీతాలు గత ప్రభుత్వం ఆలస్యంగా వేయడంతో సదరు ఉద్యోగులు గత ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడింది. అయితే ప్రస్తుత కాంగ్రెష్ ప్రభుత్వం జీతాలను ఒకటి నుంచి 5వ తేదీలోపే జమ చేస్తున్నా... ఆ జీతాలు మాత్తం పంచాయితీలో పనిచేసేందుకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని పంచాయితీ కార్యదర్శులు అంతర్ మతనం చెందుతున్నారు. ప్రస్తుత వేసవికాలం కావడంతో ఎక్కడా కూడా నీటి సన్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే గ్రామాలలో తలెత్తే చిన్న చిన్న పైపు లైను లీకేజీలను సైతం మరమత్తులు చేయించలేని విధంగా ఆర్థిక పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితులలో ఏం చేయాలో దిక్కుతోచని విధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సకాలంలో గ్రామ పంచాయితీలకు నిధులు విడుదల చేస్తే ఆటంకాలు తలెత్తకుండా ఉంటాయి.

## నేరాలు-దారుణాలు



# గిరిజన కుటుంబాలకు సౌకర్యాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## -టెలికాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరి శరత్

భద్రాచలం, ప్రభాతవార్త :



బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటూ దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించడానికి, ఐటిడిఏ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి కావాల్సిన వసతి సౌకర్యాలు కల్పించడానికి చొరవ చూపాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరి శరత్, ఐటిడిఏ పీవోలకు ఆదేశించారు. ఆదివారం హైద్రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ డైరెక్టర్ సమజ్వాలతో కలిసి పీవీటీజీ మారుమూల ప్రాంత కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు ప్రధానమంత్రి జన్‌జాతి, ఆదివాసీ న్యాయ మహాఅభియాన్ (పీఎం జన్ధన్) పథకం కింద కల్పించాల్సిన వసతి సౌకర్యాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆదివాసీ గిరిజన గ్రామాలలోని కొండరెడ్ల కుటుంబాలలోని ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్, ఆయుష్మాన్ భవ కార్డు, పీఎం కిసాన్ క్రెడిట్ కార్డు, ఫారెస్టు పోడు భూములకు పట్టాలు అందించే కార్డు, పీఎం కిసాన్ క్రెడిట్ కార్డు, ఫారెస్టు పోడు భూములకు పట్టాలు అందించే కార్డు, రేషన్ కార్డులతో పాటు గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం ఉన్నది, లేనిది



# పోలీస్ సబ్ డివిజన్‌గా మధిర

## -నియోజకవర్గ మండలాల పిఎస్‌లు పరిధిలోకి

## -రెవెన్యూడివిజన్ ఏర్పాటు దిశగా అడుగులు

## -'డిప్యూటీసిఎం' హామీల అమలులో మరో అడుగు




మధిర,ఆగస్టు25ప్రభాతవార్త

మధిర శాసనసభ్యుడు డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క ఇచ్చిన హామీలలో బాగంగా మధిర నియోజకవర్గం గత వైభవాన్ని సంతరించుకునే దిశగా చర్యలకు ఆయన శ్రీకారం చుట్టారు. మధిర నియోజకవర్గానికి రెవెన్యూడివిజన్ హోదాను కల్పించాలని తెలంగాణ రాష్టం ఏర్పడిన తరువాత గత పాలకులు జిల్లాల విభజన,రెవెన్యూడివిజన్ల ఏర్పాటు ప్రక్రియను చేపట్టిన క్రమంలో మధిరను రెవెన్యూ డివిజన్ చేయాలని ఉవ్వెత్తున లేచిన ఉద్యమానికి అన్నిరాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, వ్యాపారవర్గాలు తోడై నిరసనరిలేదీక్షలు చేపట్టి చివరకు నిరవధిక దీక్షలతో ముక్తకంఠంతో ఈప్రాంత ఔనత్యాన్ని,ప్రాభవాన్ని కాపాడాలని డిమాండ్‌చేసాయి. మధిరకు దక్కాల్సిన హోదాను మార్పుచేసి కల్లూరును సబ్‌డివిజన్‌గా చేసేందుకు నాటి ఎంపిగా ఉన్న పొంగులేటిశ్రీనివాసరెడ్డి యత్నాలకు నాటి ప్రభుత్వం అండగా నిలిచింది. ఈప్రాంతంలో దశాబ్దాల కాలంగా కొనసాగిన సబ్‌డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలన్ని కల్లూరుకు తరలిపోయాయి. ఆక్రమంలో ఉపశమనంగా మధిర ను ఖమ్మం రెవెన్యూడివిజన్‌లోనే ఉంచేందుకు మాత్రం ఉద్యమపోరాటం, నాటి ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క ఒత్తిడితో ప్రభుత్వం తలొగ్గింది. ఆనాడు ఇచ్చిన హామీలో బాగంగా భట్టివిక్రమార్క మధిర నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని మరోమారు 2023 ఎన్నికల సమయంలో ప్రకటించిన క్రమంలో ప్రస్తుతం మధిర పోలీస్‌సబ్‌డివిజన్‌గా మార్పు కాబోతుండడం గమనార్హం. ఇదే క్రమంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి ఆయన త్వరలోనే కార్యచరణప్రతిపాదనను అమలులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ప్రస్తుతం మధిర పోలీస్‌సబ్‌డివిజన్ ఏర్పాటు ప్రక్రియలో బాగంగా ఖమ్మం కమీషనరేట్ పరిధిలో కొత్తగా ఏర్పడనున్న ఈసబ్‌డివిజన్‌లో మధిరటౌన్, బోనకల్, ముదిగొండ పోలీస్‌స్టేషన్ల సిఐర్యాంకు అధికారులు ఎస్‌హెచ్‌వోలుగా మిగిలిన మధిరరూరల్,ఎర్రుపాలెం,చింతకాని పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు ఎస్‌హెచ్‌వోలుగా మధిర సర్కిల్ పరిధిలో ఉండనున్నట్లు తెలిసింది. చింతకాని పోలీస్‌స్టేషన్ ఇప్పటివరకు వైరా సర్కిల్ పరిధిలో ఉండగా, ముదిగొండ ఖమ్మంరూరల్ పరిధిలో ఉండేది. ప్రస్తుతం పునర్వవస్థీకరించనున్న పోలీస్ స్టేషన్ల పరిధిని ఆయా నియోజకవర్గాల పరిధిలో ఒక డిఎస్పీ(ఎసిపి) స్థాయిలోకి తీసుకువచ్చే చర్యలు కార్యరూపం దాల్చడం గమనార్హం. నియోజకవర్గాల పరిధిలో అధికార పాలనా యంత్రాంగాలు కేంద్రీకృతం చేయడం ద్వారా నియోజకవర్గాల పరిధిలోని మండలాలలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమపథకాల అమలు, అధికార యంత్రాంగం బాద్యతాయుతమైన విదినిర్వహణలకు ఆస్కారం ఏర్పడనున్నదని చెప్పవచ్చు. ప్రధానంగా మూడు నియోజకవర్గాల పరిధిలో అటు పోలీస్,రెవెన్యూ, ఇతర విబాగాలు ఉండడం తో ప్రస్తుతం మార్పుదిశగా కేంద్రీకృతం దిశగా చేపట్టనున్న చర్యలు మధిర నియోజకవర్గానికి, ఈప్రాంత అభివృద్ధికి పరోక్షంగా దోహదపడతాయని చెప్పవచ్చు.




## వైఆర్‌జీకే లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవీ బాధితులకు అవగాహన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




వైఆర్‌జీకే లింక్ వర్కర్స్ స్కీం వారి ఆధ్వర్యంలో హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారం, పంపిణీ, మానసిక ధైర్యం అనే అంశాలపై భద్రాచలంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి హెచ్ఐవీ బాధితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఆర్‌జీకేర్ లింక్ వర్కర్ స్కీం డీఆర్‌పీ శివయ్య మాట్లాడుతూ .. ప్రభుత్వం నుంచి అందాల్సినటువంటి ప్రభుత్వ పథకాలను అందే విధంగా కృషి చేయడానికి వైఆర్‌జీకేర్ లింక్ వర్కర్స్ స్కీం సంస్థ, అప్పుప్లస్ నెట్వర్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, వారికి న్యూట్రిషన్ కిట్స్ కూడా అందజేయడం జరిగిందని, అలాగే ప్రభుత్వం నుంచి అందాల్సినటువంటి ప్రభుత్వ పథకాలు ఉన్నాయని, అంత్యోదయ కార్డ్స్, ఆసరా కార్డ్స్, న్యూట్రిషన్, ఆసరా పెన్షన్, ఆయుష్మాన్ భవ కార్డ్, ఈ శ్రమకార్డ్, లేబర్ ఇన్సూరెన్స్, ఈ పథకాలను హెచ్ఐవీతో జీవిస్తున్న వారు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌జీకేర్ లింక్ వర్కర్స్ స్కీం, డీఆర్‌పీ శివయ్య, సూపర్‌వైజర్ కావేరి, లింక్ వర్కర్స్ జరీనా, రాణి, అప్పుప్లస్ నెట్వర్స్ శంకర్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రావణ మాసంలో బోనాల జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి ముదిరాజ్ కమ్యూనిటీకి సంబంధించిన 100 కుటుంబాల వారంతా కలిసి గ్రామ దేవతగా పూజించే ముత్యాలమ్మ అమ్మవారిని పూజించడం జరిగింది. అమ్మవారికి మొక్కలు సమర్పించుకున్నారు. అమ్మవారిని నమ్ముకుంటే పాడి పంట సమృద్ధిగా ఉంటాయని అమ్మవారిని మొక్కుకున్నారు. గత 50 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమం గణనంగా ముదిరాజ్ సంఘం నాయకులు జరుపుతున్నారు.

## దివ్యాంగ బాలల అలింకో సద్వినియోగం చేసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కొత్తగూడెంలోని ఆనందకని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈ నెల 27వ తేదీన 18 సంవత్సరాలలోపు దివ్యాంగులైన విద్యార్థులకు నిర్వహించే అలింకో క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపులో ఎంపిక చేసిన విద్యార్థులకు అలింకో కంపెనీ వారు పరికరాలు ,ఉపకరణాలు అందజేస్తారని, సమాచారం కోసం 7981104457, 9963280621 నెంబర్‌లకు సంప్రదించాలని, ఈ అవకాశాన్ని దివ్యాంగ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా గ్రామదేవత పూజలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాలలో గ్రామదేవత అయిన ముత్యాలమ్మ తల్లికి శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బోనాలు సమర్పించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. రెడ్డిపాలెం గ్రామ పెద్ద బూసిరెడ్డి శంకర్‌రెడ్డితో పాటు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి గ్రామస్తులందరూ మేళతాళాలతో బోనాలను, మొక్కలను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



## కృష్ణాష్టమి సందర్భంగా గిరిజన దర్బార్ రద్దు

భద్రాచలం, ప్రభాతవార్త :



సోమవారం శ్రీకృష్ణష్టమి (పండుగ) సందర్భగా భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి (పండుగ) ఉన్నందున ఐటిడిఏ యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా గిరిజన దర్బార్ రద్దు చేయడం జరిగిందని, గిరిజనులు ఇట్టి విషయాన్ని గమనించి అర్జీలు సమిర్పించడానికి భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయంకు రావద్దని ఆయన తెలిపారు.

## వయనాడ్ వరద బాధితుల కోసం సహాయ నిధి క్యాంపెన్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కేరళలో వయనాడ్ వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు దుమ్ముగూడెం సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మీనగరం గ్రామంలో ఆ పార్టీ నేతలు సహాయ నిధి క్యాంపెన్ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగరం గ్రామంలోని పలు దుకాణ సముదాయాల వద్ద వరద బాధితుల కోసం సహాయం చేయాల్సిందిగా అర్జించారు. సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ .. కేరళ రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు కొండలు విరిగి అనేకమంది పేద ప్రజలు మరణించారని, ఆ బాధితుల కుటుంబాల కోసం సహకరించాలని వారు వ్యాపార స్తులను, చిరువ్యాపార స్తులను అభ్యర్థించారు. లక్ష్మీనగరం గ్రామంలో తిరిగి సేకరించిన డబ్బులు వరద బాధిత ఆర్థిక సహాయం నిధికి పంపనుం ్నట్లు వారుతెలిపారు. బాధిత సహాయ నిధికి సేకరించిన వారందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ, సరియం రాజమ్మ, యలమంచి శ్రీనుబాబు,మహ్మద్‌భేగ్, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, గుడ్ల తాతరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## షరతులు లేకుండా కులధృవీకరణ పత్రాలు అందజేయాలి

### -మహాత్మగాంధీ విగ్రహం ఎదుట మౌన నిరసన దీక్ష చేసిన మున్నూరుకాపులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మున్నూరుకాపు కులస్తులకు ఎటువంటి షరతులు లేకుండా కులధృవీకరణ పత్రాలు అందించాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు పూదోట సూరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యపటేల్ పిలుపు మేరకు దుమ్ముగూడెం మండల మున్నూరుకాపు కమిటీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న మహత్మ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం ఆ కులస్తులు పది నిమిషాల పాటు మౌన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ... రాష్ట్రంలో 23 శాతంగా ఉన్న మున్నూరుకాపుల సంక్షేమం కోసం ప్రతి యేటా బడ్జెట్‌లో రూ.3వేల కోట్లను కేటాయించాలని, కోకపేటలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన స్థలంలో భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పత్తివాట జగదీష్, బైరెడ్డి సతీష్, కెల్లా శేఖర్, అల్లాడి వెంకటేశ్వరరావు, లంకా ప్రసాద్, పిల్లా సాయిబాబు, బైరెడ్డి అరవింద్, ముత్యాలరావు, సత్యనారాయణ, శివ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో డా.గజపతిరావుభూపాల్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం డా.గజపతిరావుభూపాల్ ఐపీఎస్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## ఓరుగల్లు కళలకు పుట్టినిల్లు: ఏనుగుల రాకేష్‌రెడ్డి

ప్రభాతవార్త- సుబేదారి:

ప్రతిష్టాత్మక పేరున్న ఓరుగల్లు కళలకు పుట్టినిల్లని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ భవన్‌లో పీఎస్పి కళానిలయ ప్రథమ వారోత్సవాలు హంటర్ రోడ్డులో గల పిఎస్‌పి కళా నిలయాన్ని పిల్లల మర్రి సతీష్ పుష్పలతలు ప్రారంభించారు. ఈ పీఎస్‌పి నిలయంలో గత ఏడాది కాలంలో పిల్లలకు శాస్త్రీయ నాట్యంతో పాటు, కరాటే, యోగాజ్, హిందుస్థానీ సంగీతం, విష్టర్స్ డ్యాన్స్, స్కెటింగ్, వంటి కళలను నేర్పించడానికి ఎంతగానో కృషి చేస్తున్నారు. పీఎస్‌పి కళా నిలయ వ్యవస్థాపకులు వారి చిన్నారులు సాయి ప్రియ, శివప్రియలకు కూచిపూడి శాస్త్రీయ నృత్య సంగీత కళలపై ఉన్న మక్కువతో ప్రారంభించనట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఓరుగల్లు కళలను పుట్టినిల్లని అలాంటి మన ప్రాంతంలో కళలను కాపాడటం కోసం పీఎస్‌పి వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. యువత పాశ్చాత్య పోకడలకు ఆకర్షితులైన ఈ నేపథ్యంలో కళలకు ప్రాధాన్యతను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పీఎస్పి వారు చేస్తున్న కృషికి ఎటువంటి సహాయ సహకారాలు తోడ్పాడు అందించడానికైనా అందుబాటులో ఉంటానని హామి ఇచ్చారు.

# కార్పోరేషన్ నిధులు జారీ చేయాలంటూ గళమెత్తిన మున్నూరుకాపులు



లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 25 - (ప్రభాతవార్త): బీసీ కార్పోరేషన్ ప్రకటించి నెలలు గడుస్తున్న నిధులు జారీ చేయకపోవడంతో ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని మున్నూరుకాపులు తమ నిరసన వ్యక్తం చేశారు. ముఖానికి కండువాలతో మాస్కులు ధరించి మౌన పోరాట నిరసన దీక్ష చేశారు. ప్రధానంగా మున్నూరు కాపు కార్పోరేషన్ కమిటీని ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడం అదే విధంగా నిధులు కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. మున్నూరు కాపు బాలబాలికల వసతి గృహాల కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో అత్యధిక శాతం జనాభా ఉన్న మున్నూరు కాపులు భాగస్వామ్యమయ్యారని గుర్తు చేశారు. ఇప్పటికైనా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులకు రూ.2 వేల కోట్లు కార్పోరేషన్ నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం బాధ్యులు కాసా హనుమంతరావు, వల్లాల ప్రసాద్, జే.తారక్, కోల నరసయ్య, పెంచాలా సంపత్, సారంగపాణి, బి.శ్రీనివాస్, మురళి, దొడ్డా సురేష్, వెంగళరావు, సూరయ్య, కొత్వాల ఉమామహేశ్వరరావులు పాల్గొన్నారు.




## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

పాల్వంచ టౌన్, ఆగస్టు 25 - (ప్రభాతవార్త):



పాల్వంచలోని పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో త్వరలో చేపట్టబోయే పునర్నిర్మాణాలకు ఇల్లెందు సుభాష్‌నగర్‌కు చెందిన అమ్మవారి భక్తులు మూట వేముల రాజ్యలక్ష్మీ - రాజనర్సు దంపతులు రూ.5116 విరాళంగా అందజేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు చేసి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందజేశారు.

## రామచంద్ర కాలేజీలో యోగాసన పోటీలు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 25 - (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆదివారం ఐదవ జిల్లాస్థాయి యోగాసన పోటీలు నిర్వహించారు. స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో ప్రతిభ కనపర్చిన వారిని ఎంపిక చేశారు. జిల్లాలోని వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లనున్నారు. మొదటి బహుమతి కొత్తగూడెం మైనార్టీ స్కూల్, రెండో బహుమతి త్రివేణి స్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరమహేశ్వర లింగం, జనరల్ సెక్రటరీ బట్టు మధ్రమీల, ఎంఎన్ నరసింహారావు, అరుణలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుండాలసాయమ్మ తల్లికి బోనాలు

రుద్రంపూర్, ఆగస్టు 25 - (ప్రభాతవార్త):



వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆదివారం రుద్రంపూర్‌లోని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి జీకేవోసీ గుట్టపై ఉన్న గుండాలసాయమ్మ తల్లికి బోనాలు సమర్పించేందుకు తరలి వెళ్లారు. ఆలయ పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో బోనమెత్తారు. మేళతాళాలతో రుద్రంపూర్ రామాలయం నుంచి కాలినడకన మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మవారి ఆలయానికి నడుచుకుంటూ వెళ్లి బోనాలు సమర్పించుకున్నారు. భక్తులు సదానందం, మర్రి సందీప్, వినయ్, వికాస్, ప్రభాకర్, కల్పన, ఇందిరా పాల్గొన్నారు.

## మృతులిద్దరూ కొత్తగూడెం వాసులే

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 25 - (ప్రభాతవార్త): బూర్గంపాడు మండలంలోని జింకలగూడెం అంజనాపురం గ్రామాల మధ్య ఉన్న సీతారామా ప్రాజెక్టు కాలువలో పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటనలో కొత్తగూడెం వాసులే ఉన్నట్లు తెలిసింది. సీతారామా ప్రాజెక్టు కాలువలో పడిన ఇద్దరి మృతదేహాలను వెలికి తీయగా కొత్తగూడెం రామవరంకు చెందిన వారుగా గుర్తించారు. ఒకరికి 25 సంవత్సరాలు, మరొకరికి 45 సంవత్సరాలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టగా మృతులిద్దరూ కొత్తగూడెం వాసులేగా తేలింది. కొత్తగూడెంలోని హాస్పిటల్ ఏరియాకు చెందిన వీరిద్దరూ చేపలు పట్టడానికి వెళ్లి ఒకరులో కాలువలో జారి పడగా అతన్ని రక్షించడానికి ఇంకొకరు వెళ్లి ఇద్దరూ కూడా కాలువలో పడి మృతి చెందారు. మృతుల్లో ఎస్‌కే జమీరుద్దీన్ (42), ఎస్‌కే జహీర్ (20)లు ఉన్నట్లు నిర్ధారణ అయింది.

## టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సమావేశానికి అందరు తరలిరావాలి

### - టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ

రుద్రంపూర్, ఆగస్టు 25 - (ప్రభాతవార్త):



రామవరం టీబీజీకేఎస్ ఆఫీస్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ మాట్లాడు తూ.... భూపాలపల్లిలో ఈనెల 27వ తేదీన జరిగే సెంట్రల్ కమిటీ సమావేశానికి టీబీజీకేఎస్ కేంద్ర కార్యవర్గ సభ్యులు అందరూ కూడా హాజరుకావాలని కోరారు. మంగళవారం ఉదయం 10 గంటలకు భూపాలపల్లిలోని టీబీజీకేఎస్ జిల్లా కార్యాలయంలో ఈ సమావేశం ఉంటుందని, యూనియన్ నిర్మాణం, యూనియన్ ఫంక్షనింగ్, కార్యక్రమాల నిర్వహణ, విద్య, వైద్య, కార్మికుల రక్షణపై చర్చ, లాభాల్లో వాటాపై అవలంబించాల్సిన కార్యక్రమాల రూపకల్పన, ఎన్నికలు, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకు పత్రాలు ఇవ్వడంలో యాజమాన్యం, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ద్వంద వైఖరిపై టీబీజీకేఎస్ వైఖరి, భవిష్యత్ కార్యాచరణపై సమావేశం, చర్చ ఉంటుందన్నారు. సెంట్రల్ కమిటీ మెంబర్లు, ఆఫీస్ బేరర్లు తప్పకుండా సకాలంలో హాజరుకావాలని కోరారు. టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, ఏరియా ఉపాధ్యక్షుడు గడప రాజయ్యలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ బస్సు డ్రైవర్‌కు గాయాలు

పాల్వంచ క్రైం, ఆగస్టు 25 - (ప్రభాతవార్త):



పాత పాల్వంచ బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం వేగంగా వస్తున్న ఓ ప్రైవేట్ బస్సు బండిపై వెళ్తున్న ప్రైవేట్ బస్సు డ్రైవర్‌ను ఢీ కొట్టిన ఘటనలో డ్రైవర్ వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... గౌతంపూర్‌కు చెందిన రిటైర్డ్ సింగరేణి డ్రైవర్ పాల్వంచలోని ఓ ప్రైవేట్ బస్సుకు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం బస్సుకు కొంచెం రిపేర్ ఉండటంతో అది పూర్తి చేసుకొని తిరిగి తన బండిపై పాల్వంచ నుంచి గౌతంపూర్‌కు వస్తున్న క్రమంలో పాల్వంచలో వెనుక నుంచి వస్తున్న మరో ప్రైవేట్ బస్సు వేగంగా ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన వెంకటేశ్వర్లును పాల్వంచకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూలూరుపాడులో మాలల ఆత్మీయ సమ్మేళనం

### - ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్

జూలూరుపాడు, ఆగస్టు 25 - (ప్రభాతవార్త): జూలూరుపాడు మండలంలో ఉన్నటువంటి ఐదు గ్రామాల్లో ఉన్న మాల సోదరులందరూ కలిసి మాలల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇంటర్నేషనల్ కంపెనీ సఫారస్ అధ్యక్షుడు శీలం రాజేష్, జేఎన్‌టీహెచ్ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ మందారం జీత్‌కుమార్, ఉద్యోగుల సంఘం గెజిటెడ్ అధ్యక్షుడు వెంకటముత్యం, జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్‌లు పాల్గొని మాట్లాడుతూ.... మాలలు అందరూ ఐక్యంగా ఉండాలని, ఎవరికీ ఏమీ ఆపద వచ్చినా అందరూ కలిసికట్టుగా ఉండి కొట్లాడాలని అన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా జరుగుతున్న వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి ప్రతీ ఒక్కరూ సంసిద్ధులు కావాలని, వర్గీకరణను వెనక్కు తీసుకునే వరకు ప్రతీ ఒక్కరూ సైనికుల్లా కొట్లాడాలని, ఇదే స్ఫూర్తిగా ప్రతీ ఒక్క మండలంలో మాలలు ఆత్మీయ సమ్మేళనాలు తామంతట తామే ఏర్పాటు చేసుకొని యుద్ధానికి ప్రతీ ఒక్క మాల కుటుంబం సిద్ధమవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుడిబుడి ప్రతాప్, బడుగు వీరస్వామి, విలన్, తిరుపతిల కమలాకర్, పోతురాజు రామారావు, రమేష్, బరిగడ రమేష్, విలంగి సుందర్‌రావు, కాస్తోళ్ల ప్రసాద్, పప్పులో జాన్, వెంకటేష్, కల్లోజి శివకుమార్‌లు పాల్గొన్నారు.



## షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

చుంచుపల్లి, ఆగస్టు 25 - (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న రుణమాఫీని షరతులు లేకుండా ప్రతీ ఒక్క రైతుకు మాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువనేత మూడ్ జయరాం నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. పగలనక, రాత్రనక శ్రమిస్తూ దేశానికి అన్నదాతగా నిలుస్తున్న ప్రతీ ఒక్క రైతుకు రుణమాఫీ చేసి రైతన్నలను ఆదుకోవాలని కోరారు. విడతల వారీగా షరతులతో కూడిన రుణమాఫీ చేయడం వల్ల రుణమాఫీ కాని రైతులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం పండుగల సాగాలంటే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు రైతుభరోసాను కూడా సకాలంలో ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రైతన్నలకు మద్దతుగా ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనతనే ఉంటామని ఆయన అన్నారు.

# సేవల ఫలితంగానే సీపీఐకి ప్రజాదరణ

– పాల్వంచ మండలంలో సీపీఐకి తిరుగులేదు

– ప్రతీ సమస్యకు పరిష్కారం చూపే వరకు విశ్రమించను

– 150 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

**పాల్వంచ, ఆగస్టు 25 - ప్రభాతవార్త:** ప్రజా క్షేత్రంలో ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సేవలు ఫలితంగానే సీపీఐకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం కిన్నెరసానిలో ఆత్మీయ సమ్మేళన సభ జరిగింది. సభ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వల్లపు యాకయ్య, కొంగర అప్పారావు, ఖాసీంల నేతృత్వంలో వివిధ పంచాయతీల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, 150 కుటుంబాలు కూనంనేని సమక్షంలో సీపీఐలో చేరాయి. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ... గడిచిన ఎనిమిది నెలల్లోనియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, వైద్యం, రహదారుల సౌకర్యం లాంటివి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అదునుమిల్లి సాయిబాబు, ఉప్పుశెట్టి రాహుల్, దుగిరాల సుధాకర్, గుండాల



నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, మన్నెం వెంకన్న, శనిగరపు శ్రీనివాస్, జకరయ్య, వేములపల్లి శ్రీను, ఎస్‌కె రెహమాన్, కరీం, వైఎస్ గిరి, మాజీ సర్పంచ్ విజయ్, వేములపల్లి రాజ శేఖర్, ఎరుకుల వెంకటేశ్వర్లు, శంకర్, రంగారావు, రంజిత్, రవి, రామకృష్ణ, ఎస్‌కే లాల్‌పాషా, శ్రీనివాస్, గురవయ్య, గురుమూర్తి, రాములు, ఆదినారాయణ, అల్లి వెంకటేశ్వర్లు, లచ్చిరాం, కృష్ణమూర్తి, ఉపేందర్‌రెడ్డి, గౌస్ ఖాజా, అమృతరావులు పాల్గొన్నారు.




## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

*పాల్వంచ క్రైం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:*





ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పాల్వంచ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... పట్టణ పరిధిలోని వెంగళరావు కాలనీకి చెందిన లంజపల్లి రామకృష్ణ (36) స్థానికంగా చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించడం భారంగా మారడంతో ఈ మధ్య కాలంలో మద్యానికి బానిసయ్యాడు. తరచూ ఆర్థిక పరిస్థితుల విషయాల గురించి ఆలోచిస్తూ మానసికంగా కృంగి పోయాడు. ఈ క్రమంలోనే మద్యం మత్తులో శనివారం అర్ధరాత్రి ఇంట్లో కూరగాయలు తరిగే కత్తితో మెడ కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కిందపడి కొట్టుకుంటూ రక్తం మడుగులో పడి ఉన్న రామకృష్ణను భార్య సంధ్య చూసి కుటుంబ సభ్యులను లేపింది. దీంతో వారు అతన్ని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రామకృష్ణ ఆదివారం మృతి చెందాడు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతుడి తండ్రి నాగభూషణం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్సై సుమన్ తెలిపారు.

# కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు బేసిక్ పే అమలు చేయాలి



*పినపాక, ఆగస్టు 25 - ప్రభాతవార్త:*

కేజీబీవీ, యూఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లకు బేసిక్‌పై అమలు జీతాల పెంపు, రిటైర్డ్ అయిన వారికి 5 లక్షల చెల్లింపుకై ఆగస్టు 30న జరిగే ఛలో ఎస్‌పీడీ ఆఫీస్ (ఛలో హైదరాబాద్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కేజీబీవీ వర్కర్లను కోరారు. మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో వర్కర్లతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో సుమారు 7 వేలకు పైగా నాన్ టీచింగ్ వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారని, వీరికి కనీస వేతనాలు అమలు కావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల జీవో ప్రకారం 18 వేల నుంచి 28 వేలకు పైగా సిబ్బందికి చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వ జీవో ప్రకారం 21 వేల నుంచి 30 వేల వరకు చెల్లించాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ సంస్థలోని వారికి కనీసం 15 వేల నుంచి ఆపైన చెల్లిస్తున్నారని, కేజీబీవీల్లో పనిచేస్తున్న వారికి రూ. 9750 నుంచి రూ.14300 మాత్రమే కేటగిరిల వారీగా చెల్లిస్తున్నారని, ఒకే విద్యా వ్యవస్థలో, సంస్థల్లో పని స్వభావం ఒకటే ఉన్నప్పటికీ వేతన వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి నాగేశ్వరరావు, సుజాత, విజయలక్ష్మీ, సారమ్మ, రమణ, చిట్టెమ్మ, పార్వతి, సుజాత, రజిత, సునీత, నాగమణి, పద్మ, నమిత, అశ్విని, స్వరూప, సుధారాణి, సౌభాగ్య, పార్వతి పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే లడాయికి సిద్ధం

– తక్షణమే గిరిజన నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

– ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:** ప్రభుత్వం తక్షణమే గిరిజన నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే లడాయికి సిద్ధమని ఎస్టీ సంఘాల నాయకులు హెచ్చరించారు. స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తీర్మానం చేసి వందశాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, జనరల్ డీఎస్సీ 2024 నోటిఫికేషన్‌తో ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోతున్నందున దీంతోపాటు ఏజెన్సీ డెస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, ఎస్టీల పది శాతం రిజర్వేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. తెలంగాణ



లోని ఐటీడీఏలలో బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. 1996 పీసా చట్టం ప్రకారం స్థానిక గిరిజన అభ్యర్థులతోనే వందశాతం భర్తీ చేయా లని, 29 ప్రభుత్వ శాఖల్లో వంద శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ, విద్యార్థి, యువజన సంఘాల నేతలు వాంకు డోత్ హాతీరాం, ఇర్పా ప్రకాష్ దొర, కేశవ్ నాయక్, ఉపేందర్ నాయక్,రాంజీ నాయక్, హాతీరాం నాయక్, కిరణ్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*చంద్రుగొండ, ఆగస్టు 25 - ప్రభాతవార్త:*




ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభల్లో సందర్భంగా మహిళలతో కార్యక్రమం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల నాయకులు పాల్గొని ఈ నెల 31న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోజా కుమారి, భద్రమ్మ, రమణ, లక్ష్మీ, రాజమ్మలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల కొరత తీర్చాలి

– బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:*

పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల కొరత తీర్చాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మొత్తంగా 23 మంది వైద్యులకు గాను 12 మంది మాత్రమే ఉన్నారని, ఇదనదరు గైనకాలజిస్టులకు గాను ఒక్కరే ఉన్నారని, అదే విధంగా ఆర్థోపెడిక్ కంటికి వైద్యులు లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసి 24 గంటలు ఆక్సిజన్ సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గతంలో 50 పడకలకు, 50 ఆక్సిజన్ కన్సెక్టర్స్ ఉండగా ఇప్పుడు కేవలం 20 మాత్రమే ఉన్నాయని తెలిపారు. డయాలసిస్ సెంటర్ మంజూరై నెలలు గడుస్తున్నా ఇంకా డయాలసిస్ సేవలు అందుబాటులోకి రాలేదని వెంటనే డయాలసిస్ సెంటర్ ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కటికాల రంజిత్, సరోజ, మురళి పాల్గొన్నారు.




## దుమ్ములేపుతున్న వాహనాలతో ప్రజల ఇబ్బందులు

**రుద్రంపూర్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:**



రుద్రంపూర్, గౌతంపూర్ మధ్యలో జరుగుతున్న నిర్మాణ పనుల్లో భాగంగా సింగరేణి క్వార్టర్స్ వెహికిల్స్ రాకపోకలతో దుమ్ములేపుతున్నాయి. జయశంకర్ గ్రౌండ్ నుంచి శ్రీ ఇంక్లైన్ వెళ్లే దాకా దుమ్ము రోడ్ల మీద మట్టితో రుద్రంపూర్ ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో 19వ వార్డు

**-కనీస సౌకర్యాలు**

**కల్పించాలని కాలనీవాసుల నిరసన**



మహబూబాబాద్,ఆగస్టు25,ప్రభాతవార్త

మున్సిపాలిటి ఛైర్మన్ ప్రాతినిధ్యం వహించే 19వ వార్డులోని కన్నన్న కాలనీ, కవిత కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, వార్డు కన్వీనర్ చిదిరాల జ్ఞానేశ్వర్‌లు అన్నారు. సిపిఐ వార్డు బాట, ప్రజామాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వ వార్డులోని పలు కాలనీల్లో ఇంతవరకు సీసీరోడ్లు వేయలేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ బురదమయం అయ్యాయని దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీదిలైట్లు లేకపోవడంతో రాత్రి అయితే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడవాల్సి వస్తుందని వాపోయారు. దోమలు విపరీతంగా పెరిగిపోయాయని వాటి నిర్మూలనకు ఫాగింగ్ చేయాలన్నారు. రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తక్షణమే తొలగించాలన్నారు. కాలనీలో ఇల్లు కట్టుకున్న వారికి 58జీవో కింద ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. కాలనీల్లో అభివృద్ధి పనులు చేయాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రమేష్, నాగార్జున, జాని, ప్రవీణ్‌రెడ్డి, యాకయ్య, బిచ్చ, రాజు, రాజేష్, మహేష్, వెంకటమ్మ, సరోజ, ఉపేంద్ర, మాధవి, గోపి, బంటి, పండు, లక్కి తదితరులు పాల్గొన్నారు.




## పలు గ్రామాల్లో రోడ్డు పనులు ప్రారంభం

బోనకల్ ఆగస్టు 25, ప్రభాతవార్త :



బోనకల్ మండల పరిధిలోని ఆళ్ళపాడు టూ గోవిందాపురం రోడ్డు పనులను ప్రారంభించిన బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గాలి దుర్గారావు, పీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్‌కుమార్ క్లస్టర్ ఇన్‌చార్జీలు కర్నాటి రామకోటేశ్వరరావు, కందుల పాపారావులు ఆదివారం రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పారా వెంకటమోహన్‌రావు, తోటకూర వెంకటేశ్వరరావు, షేక్ నాగుల్ మీరా, మరీదు బరకయ్య, వేల్పుల రమేష్, భాగం పాపారావు, భాగం నాగేశ్వరరావు, మల్లాది లింగయ్య, గోవిందాపురం, ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యస్థాపనే కిసాన్‌పరివార్ లక్ష్యం

**-కిసాన్ పరివార్ సిఈవో డాక్టర్ వివేక్**

కురవి,ఆగస్టు25,ప్రభాతవార్త



రైతు రాజ్యస్థాపనే కిసాన్‌పరివార్ లక్ష్యం అని కిసాన్‌పరివార్ సిఈవో డాక్టర్ వివేక్ అన్నారు. ఆదివారం కిసాన్‌పరివార్ సీరోలు, కురవి మండలాల ఇంచార్జ్‌లు విష్ణునాయక్, భీమానాయక్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిసాన్‌పరివార్ అధినేత భూపాల్‌నాయక్ ఇచ్చిన పంచసూత్రాల హామి ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. అనంతరం చింతపల్లి టోల్‌ప్లాజా సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, హరిబాబు, వెంకన్న, వెంకటేశ్వర్లు, గణేష్, రామ్మూర్తి, శంకర్ పాల్గొన్నారు.

## ఆనాడు గురువులు నేర్పిన విద్యాబుద్దులే మాకు శ్రీరామ రక్ష

**-ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

మరిపెడ,ఆగస్టు25,ప్రభాతవార్త

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా ఆదివారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని కరుణ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మాదిరిపురం గ్రామంలోని మిషన్ హైస్కూల్‌కు చెందిన 1999-2000 పదోవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించి గత జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఆనాడు గురువులు నేర్పిన విద్యాబుద్దులే మాకు శ్రీరామ రక్ష అంటూ పూర్వ విద్యార్థులు గురువులను కొనియాడారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలను నెరమరువేసుకున్నారు. అనంతరం ఆనాడు చదువు చెప్పిన గురువులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరుసమాజంలో మంచిపేరు సాదించి పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు ప్రేమలత, ఉష, కనకర దాసు, క్రిస్టఫర్, పూర్వ విద్యార్థులు బుచ్చిరెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, వెంకన్న, అశోక్, రమేష్, అశోక్, భగవాన్, రామన్న, కృష్ణ, రాణి, విజయశాంతి, కళ్యాణి, రెహానా, రాజ్యలక్ష్మి, రాధిక, పుష్ప, సౌజన్య, లావణ్య, వసంత, సునిత, ప్రభ తదితరులు పాల్గొన్నారు.



## బిసిలకు ఎంపి,ఎమ్మెల్యే రిజర్వుడు స్థానాలు కేటాయించాలి

**-జాతీయ బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు25,ప్రభాతవార్త



బిసిలకు చట్టసభల్లో రిజర్వుడు ఎంపి, ఎమ్మెల్యే స్థానాలు కల్పించాలని జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు డిమాండ్ చేశారు. ఆదివారం బిందెశ్వరి ప్రసాద్ బిపి మండల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లకు ఆద్యుడైన బిపి మండల్ తన లక్ష్యసాధనలో ముఖ్యమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తన జీవితాంతం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు చేశారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిన బిసిలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిసిలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వాలు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధరి బాలరాజు, గంధసిరి వేణు, దూదిమెట్ల మోహన్‌రావు, తాళ్లపల్లి కమలాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి మెపా చేయూత

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన గొర్రె శారద కుమారులు గొర్రె వినయ్ అజయ్‌లు నివాసం ఉంటున్న ఇట్లు కరెంట్ షాట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైనది. విషయం తెలుసుకున్న మెపాటీజీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బాధితుల ఇంటి నిర్మాణ ఖర్చుల నిమిత్తం రూ.25వేలు దాతల సహకారంతో సేకరించారు. ఈ మొత్తాన్ని దివారం మాదన్నపేట గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ముదిరాజ్ జాతి బిడ్డలను మెపా ఎల్లవేళలా సహకారం అందిస్తుందని అన్నారు. గొర్రె శారద పిల్లలకు ఉద్యోగం ఇప్పించే బాధ్యత తీసుకుంటుందని, జాతి ఐక్యత అభివృద్ధి కోసం గ్రామంలోని ముదిరాజ్ యువత ముందుకు రావాలని కోరారు. డొనేన్స్ అందించిన దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన మెపా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, రాష్ట్ర నాయకులు బోనాల రమేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ముత్యాలమ్మకు బోనాలు సమర్పణ

ఎర్రుపాలెం, ఆగస్టు 25, ప్రభాతవార్త :



జమలాపురం గ్రామంలో గ్రామస్తులు ముత్యాలమ్మ గ్రామ దేవతకు బోనాలు చెల్లించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్దలతో తమ ఇండ్ల నుండి బోనాలు ఎత్తుకొని, మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి తమ మొక్కులను, బోనాలను ఆదివారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త తుళ్లూరి కోటేశ్వరరావు, నిర్మల, కుమారి దంపతులు, మూల్పూరి శ్రీనివాసరావు, ఎల్వీ నారాయణరెడ్డి, వేమిరెడ్డి అంకిరెడ్డి, గొల్లపూడి వెంకటేశ్వరరావు, సుకవాసి రమేష్, అంకశాల శ్రీనివాసరావు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.




## హిందూ సమాజాన్ని సంఘటితం చేయడమే విశ్వహిందు పరిషత్ లక్ష్యం

మహబూబాబాద్,ఆగస్టు25,ప్రభాతవార్త

హిందూ సమాజాన్ని సంఘటితం చేయడమే విశ్వహిందూపరిషత్ లక్ష్యం అని బజరంగ్ దళ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శివరాములు అన్నారు. విశ్వహిందూ పరిషత్ షష్టాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అనంతాద్రి ఆలయ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఈ వేడుకలు జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. హిందూ సమాజంపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టడం, యువకులను సంస్కారంగా తీర్చిదిద్దడం, దేశభక్తులుగా తయారు చేయడంలో విశ్వహిందూపరిషత్ తోడ్పాటు అమోఘం అన్నారు. కుల వివక్ష అనే తేడా లేకుండా అన్ని హిందూ కులాలు ఒక్కతాటిపైకి వచ్చి హిందూ సమాజాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షునిగా కృష్ణమోహన్, కార్యదర్శిగా నరేష్, కోశాధికారి దొంతోజు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాడుగుల వెంకటేశ్వర్లు, కమలాకర్, సంతోష్, దిలీప్, లక్ష్మీనర్సింహారావు, సురేష్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేధిస్తున్న మందుల కొరత





**-ఫీల్డ్ సిబ్బంది వద్ద మందులు లేకపోవడంతో ఆసుపత్రులకు క్యూకడుతున్న రోగులు**

**-ఇదే అదునుగా ప్రజల సొమ్ము దోచుకుంటున్న మందుల షాపు యజమానులు**




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

పేదవాళ్ళు రోగాల భారిన పడితే పెద్దదిక్కుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో తీవ్ర మందుల కొరత అటు రోగులను, ఇటు సిబ్బందిని వేధిస్తున్నాయి. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం, నర్సాపురం మూడు పీహెచ్‌సీలు ఉండగా సుమారు 100 గ్రామాల పేద ప్రజలు అనారోగ్య సమస్యలు తలెత్తితే ఆ మూడు పీహెచ్‌సీల వద్దకు వెళ్ళి చికిత్స పొందుతారు. ఇందులో 24 గంటల ఆసుపత్రి అయిన దుమ్ముగూడెం పీహెచ్‌సీలో మందుల కొరత సిబ్బందిని, రోగులను తీవ్రంగా వేధిస్తోంది. పీహెచ్‌సీలలో ఫీల్డ్‌లో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలకు గాని, ఆశావర్కర్‌లకు గాని, మందులు సరఫరా చేయకపోవడంతో ఫీవర్ సర్వేలలో గ్రామాలలో తిరిగినప్పుడు మందుల కొరత సిబ్బందిని వేధిస్తోంది. చేసేదేమీ లేక రోగులను పీహెచ్‌సీల వద్దకు వెళ్ళి పరీక్షలు చేయించుకుని మందులు తీసుకోవాలని రోగులకు తెలపడంతో పీహెచ్‌సీలకు రోగులు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో మందులు సరఫరా లేక అరకొర మందులతో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది నెట్టుకొస్తున్నారు. ఇదే అదునుగా భావించి కొన్ని ప్రైవేటు మెడికల్ షాపులు ప్రజల అవసరాలను దృష్టిలో పట్టుకుని దోపిడి చేస్తున్న పలువురు ఆర్‌ఎంపీ వైద్యులు ఇదే అదునుగా అవసరం ఉన్నా, లేకపోయినా ఎక్కువ మందులు రాసి ఇటు మెడికల్ షాపులు, ఒకవక్క ఆర్‌ఎంపీ వైద్యులు సొమ్ములు చేసుకుంటున్నారు.

**-సిబ్బంది లేక ఇబ్బంది**

దుమ్ముగూడెం పీహెచ్‌సీలో సిబ్బంది లేక ఆసుపత్రి నిర్వహణ ఇబ్బందిగా మారింది. గత నెల రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన వైద్యఆరోగ్య సిబ్బంది బదిలీలల భాగంగా దుమ్ముగూడెం పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఫార్మాసిస్టు ల్యాబ్ టెక్నిషియన్, ముగ్గురు స్టాఫ్ నర్సులు బదిలీ కాగా .. ఆ పోస్టులు ఎవరితో భర్తీ కాక ఖాళీగానే ఉండడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న సిబ్బందితోనే సర్దుబాటు చేసి ఆసుపత్రిని నెట్టుకురావడం ఆసుపత్రిలో ఉన్న సిబ్బందికి భారంగా మారింది. ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో నుంచి బదిలీపై వెళ్ళిన సిబ్బంది స్థానంలో ఏజెన్సీలోకి ఇతర ప్రాంతాల నుంచి సిబ్బందికి ఇక్కడికి రావడానికి మక్కువ చూపకపోవడంతో ఆ పోస్టులు ఖాళీగానే మిగిలిపోయాయి. ముఖ్యంగా దుమ్ముగూడెం పీహెచ్‌సీలో రక్తపరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నిషియన్ లేకపోవడంతో రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించలేకపోతున్నారు. కేవలం ప్రభుత్వ ఆసుపత్రులే ఆధారంగా వస్తున్న పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. అందుకు అనుగుణంగా ఆసుపత్రిలోని పూర్తి స్థాయి మందుల నిల్వలు, ఫీల్డ్ స్టాఫ్ వద్ద సరిపడా మందులు, పీహెచ్‌సీలలోని ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేసి పేద ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

# పేద ప్రజలకు ఎర్రజెండానే భరోసా




**- కొత్తగూడెం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం**

**- నియోజకవర్గ రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు సీతారామా నీళ్లను మళ్లించేందుకు కృషి**

**- పెనగడప పంచాయతీ నుంచి 120 కుటుంబాలు సీపీలో చేరిక**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

కార్మికులకు, కర్షకులకు, పేద వర్గాల ఎర్రజెండానే భరోసాగా నిలుస్తోందని, వందేళ్లుగా ప్రజల పక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సీపీఐ నిలబడిందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. చుంచుపల్లి మండలం పెనగడప పంచాయతీలో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం సందర్భంగా మన్నెం వెంకన్న, పఠాన్ ఖాసీం ఖాన్, ఆలీం, తాజుద్దీన్, రహీంజానీ, కుంచం శ్రీనివాస్, ఆదిమూలం శ్రీను, కుంచం మల్లయ్య, గోపాల్, బరగడి నాగరాజు, బరగడి సాగర్, ఒడపల్లి ధర్మయ్య, కృష్ణవేణి, గొగ్గెల వీరభద్రం, పూనెం నాగరాజు, తగరపు రవి, బి.రవి, నవీన్, శ్రీనివాస్, మన్నెం భాస్కర్, రఘుల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి 120 కుటుంబాలు కూనంనేని, సాబీర్‌పాషాల సమక్షంలో సీపీఐలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ... గడిచిన ఎనిమిది నెలల కాలంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నామని, ప్రజలు సుధీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కారర్యక్రమంలో సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వీరస్వామి, బొర్ర కేశవరావు, తోట రాజు, నీడాల సుధాకర్, మన్నె భద్రరావు, కట్టా పుల్లయ్య, కట్టా ఉదయ్, రామకృష్ణ, రాజు, సాయి, నవీన్‌లు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు25 – ప్రభాతవార్త:**

శ్రీకృష్ణాష్టమీని పర్వదినం సెలవురోజు కావడంతో నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. సెలవురోజు కావడంతో అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని తెలిపారు.

## కామేపల్లిలో సాంప్రదాయబద్ధంగా బోనాల పండుగ

**గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు**

**ముత్యాలమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న మహిళలు**

**ఆకట్టుకున్న నృత్యాలు**

**కామేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:**



కామేపల్లిలో శ్రావణ మాసంలో 3వ,ఆదివారం సందర్భంగా బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.గ్రామంలో వివిధ వీధుల నుండి మహిళలు బోనాలతో గ్రామ కూడలి వద్దకు చేరుకున్నారు.సామూహికంగా సాంప్రదాయ నృత్యాలతో బొడ్రాయి వద్దకు చేరుకొని అక్కడ తొలుత పూజలు చేసి అనంతరం ఊరేగింపుగా గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ దేవత వద్దకు చేరుకొని తమ మొక్కులు చెల్లించారు.గ్రామమంతా సుభిక్షంగా ఉండాలని,సకాలంలో వర్షాలు కురవాలని,పాడి పంటలు మెండుగా ఉండాలని,సస్యశ్యామలంగా గ్రామం వర్ధిల్లాలని కోరుతూ రైతులు, రైతు కూలీలు అన్ని వర్గాల ప్రజలు తమ మొక్కులు చెల్లించి బోనాలు సమర్పించారు.గ్రామ వాసులంతా జరుపుకునే పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులంతా చేరుకోవటంతో గ్రామమంతా పండుగ వాతావరణం తోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. మహిళలు, గ్రామపెద్దలు, యువజనులు, రైతులు,రైతు కూలీలు భారీగా పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది.అదే విధంగా జాస్తిపల్లి గ్రామంలో కూడా ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**





మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ముకుందా.. ముకుందా...



## నేడు కృష్ణాష్టమి

ఖమ్మంకల్చరల్ ఆగస్టు25 ప్రభాతవార్త:
సృష్టికర్త అయిన మహావిష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి శ్రీకృష్ణుడిగా జన్మించిన కృష్ణ జన్మాష్టమిని" కృష్ణాష్టమి" "గోకులాష్టమి"అని పిలుస్తారు. ఉట్లపండుగ అని కూడా పిలువబడే శ్రీకృష్ణాజన్మాష్టామి గురించి తొలి తెలుగు వాగ్గేయ కారుడు తాళ్ళపాక అన్నమాచార్యుడు ఒక కీర్తనలో సెలవిచ్చారు. ద్వాపర యుగంలో శ్రీముఖ నామ సంవత్సరంలో శ్రావణ మాసంలో బహళ అష్టమి నాడు అర్ధ రాత్రి రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణ జననం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి.శ్రీకృష్ణుడు పరిపూర్ణుడు.అన్ని అవతారాలలో కృష్ణావతారమే పూర్ణావతారామని ప్రసిద్ధి.అందుకే ఆయన్ని కృష్ణ పరమాత్మ అంటారు.కృష్ణ పరామాత్మ ఆవిర్భవించిన దివ్య తిథి కృష్ణాష్టమి .ఈ పండుగ రోజున ఉదయాన్నే స్నానాదులు పూర్తి చేసి షోడశోవారాలతో కృష్ణుని అర్చించాలి. పూజాది క్రతువు పూర్తయిన తరువాత శ్రీకృష్ణలీల ఘట్టాలని చదవాలని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి.కృష్ణాష్టమి నాడు కేవలం భగవానుని పూజించడమే కాదు ఆయన లోని కొన్ని మంచి లక్షణాలని అలవర్చుకోవాలి.ప్రతి విషయంలోను స్వార్థం ,ఈర్ష్య,అసూయలను కొంతైన విడనాడి ,మానవ జన్మకు సార్థకతని ఏర్పరుచుకోవాలి. కృష్ణతత్వాన్ని పరిశీలిస్తే తన లీలల ద్వారా భక్తులకు జ్ఞానోపదేశం చేశాడు.ఆయన చేసిన అన్ని పనులలోను అర్థం పరమార్థం కనిపిస్తాయి. ధర్మపరిరక్షణలో రాగద్వేషాల కతీతంగా వ్యవహరించాడు.ఈ రోజున కృష్ణుని అర్చిస్తే సకల పాపాలు పోతాయి.ధర్మార్థ ,కామ, మోక్ష ప్రాప్తి కలుగుతాయని స్కాన్ద పురాణం చెబుతుంది.అట్టి మహిమాన్వితమైన కృష్ణాష్టమి రోజు సూర్యోదయానికి ముందే లేచి తల స్నానం చేసి పసుపు రంగు బట్టలు ధరించాలి.తరువాత ఇంటిని పూజా మందిరంను శుభ్రం చేసుకోవాలి.గడపకు పసుపు,కుంకుమ,గుమ్మానికి తోరణాలు ,పూజా మందిరంలో ముగ్గులు వేయాలి.పూజకు ఉపయోగించే పటములకు పసుపు, కుంకుమ, గంధం,పువ్వులతో అలంకరించుకోవాలి. పూజ గదిలో ఓ మందిరమును ఏర్పాటు చేసుకొని శ్రీకృష్ణుడు,రాధతో గల ఫోటోను గాని,ప్రతిమను గాని ఉంచాలి.ఇంతలో పూజకు పసుపు రంగు అంక్షితలు,కదంబ పుష్పలు ,సన్నజాజులతో మాల, నైవేద్యానికి పానకం, వడపప్పు, కమలాకాయలు వంటివి సిద్ధం చేసుకోవాలి. కృష్ణాష్టమి రోజున ఒంటిపూట భోజనం చేసి ,శ్రీకృష్ణుడికి పూజ చేసి శ్రీకృష్ణదేవాలయాలు, గౌడీయ మఠములను దర్శించుకొనే వారికి కోటి జన్మల పుణ్యఫలం సిద్దిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.ఆలయాల్లో కృష్ణ అస్టోత్తర పూజ,కృష్ణ సహస్రనామ పూజ చెయించే వారికి వంశాభివృద్ధి ,అష్టైశ్వరాలు చేకూరుతాయని పురోహితులు అంటున్నారు.ఖమ్మం పట్టణంలో పలు దేవాలయాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిపేందుకు సిద్ధమవుతున్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఖమ్మం కార్పోరేషన్, ఆగస్టు 25, ప్రభాతవార్త :



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో డెంగ్యూ కేసులు వస్తున్నందున ఖమ్మం ప్రజలందరూ తమ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డ్రైడే కార్యక్రమం నిర్వహించుకొని నీరు ఆగకుండా చూసుకోవాలని తమ ఇంటి పరిసరాల్లో ఉన్నటువంటి కూలర్లలో రోజు విడిచి రోజు నీటి నివారాచ్చుకుంటూ ఉండాలని నీటి తొట్టెలు, బిందెలు, బకెట్లలో పట్టినటువంటి నీటిని రోజువిడిసి రోజు శుభ్రపరచుకుంటూ నీటిని మారుస్తూ ఉండాలని, ఇంటి పరిసరాల్లో, డాబాలపైన నీరు ఆగకుండా చూడాలని, తమ ఇంటటి పరిసరాల్లో ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లు పాత సామాన్లలో నీరు ఉన్న ఎడల వాటిని తీసేయాలని డెంగ్యూ దోమ మంచినీటిలోనే ఎక్కువగా నివసిస్తుంది నందున తమ పరిసరాల్లో నీటిని నాలుగు రోజులకు మించి ఆగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఒక కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య ఐపియస్ గారు ఖమ్మం నగర ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగినది.

## పీజీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త :
నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంఎ ఎకనామిక్స్, ఇంగ్లీష్, ఎం.కామ్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న వెబ్ ఆప్షన్స్‌లో తమ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని ప్రవేశాలు పొందాలన్నారు. ఎంకామ్ కోర్సులో 80, ఎంఏ ఎకనామిక్స్, ఇంగ్లీష్, ఎంఎస్ డబ్ల్యూ కోర్సుల్లో ఒక్కొక్క విభాగంలో 50 సీట్లు చొప్పున మొత్తం 150 సీట్లు ఉన్నాయని ఆయన వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కళాశాలలో సీట్లు పొందాలని సుచించారు. వివరాలకు 9346443578, 9849862802 సెల్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఇంటి స్థలం ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- అనుమతి లేకుండా నాలుగు అంతస్తుల అక్రమ నిర్మాణం
- విలేకరుల సమావేశంలో బాధితుడు చల్లా మణి




ఖమ్మం, ఆగస్టు 25, ప్రభాతవార్త :
తన ఇంటి స్థలంలో కొంత భాగాన్ని అక్రమంగా ఆక్రమించుకొని నాలుగు అంతస్తుల బిల్డింగు కడుతున్న పసుమర్తి శ్రీనివాస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చల్లా మణి విలేకరుల ముందు తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చల్లా మణి మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ఇంటి నెంబర్ 10-2-5లో గల సుమారు 200 గజాల ఇంటి స్థలాన్ని మామ జన్ను మహంతి స్వామిరావు మరణించక ముందు తన భార్య స్వప్నకు వారసత్వంగా ఇచ్చిన స్థలాన్ని జన్ను మహంతి వెంకటేశ్వరమ్మ, జయంత్, సూర్యనారాయణ, పసుమర్తి శ్రీనివాస్‌లు కలిసి అక్రమపద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, అతనిపై ఇప్పటికే అన్ని కేసులు పెట్టడం జరిగిందన్నారు. కేసు నమోదైనా అట్టిస్థలంలో నాలుగు అంతస్తుల బిల్డింగ్ కడుతూనే ఉన్నారని ఆరోపించాడు. కోర్టును ఆశ్రయించగా తనకు అనుకూలమైన తీర్పు వచ్చిందన్నారు. పసుమర్తి శ్రీనివాస్ అతని అనుచరులు నిత్యం బెదిరిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ పర్మిషన్ లేకుండా అక్రమ మార్గంలో నాలుగంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడని విమర్శించారు. అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాన్ని తక్షణమే అధికారులు నిలుపుదల చేయాలని అక్రమించిన తమ స్థలాన్ని కాపాడాలని, జిల్లా అధికారులే తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## బోనమెత్తిన గంగపుత్రులు

ఖమ్మం, ఆగస్టు 25, ప్రభాతవార్త :



ప్రతి ఏటా నిర్వహించే విధంగా శ్రావణమాసం మూడో ఆదివారం నాడు మున్నేటి నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగాభవాని దేవాలయములో గంగా మాతకు గంగపుత్ర సంఘం జూబ్లీపుర, సారధినగర్ వారి ఆధ్వర్యంలో మహిళలు భారీ సంఖ్యలో మేళ తాళాలతో డబ్బు చప్పులతో పోతురాజులు విన్యాసాలతో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వీధి వీధినా తిరుగుకుంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని స్థానిక సంఘ అధ్యక్షులు వంగాల వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురియాలని పాడిపంటలు సమృద్ధిగా పండించేలా చూడాలని మున్నేరు శాంతంగా ప్రవహించాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రతి సంవత్సరం గంగమ్మ బోనాల పండగ నిర్వహిస్తున్నామనీ అందరినీ అమ్మవారు చల్లగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కన్నం వైష్ణవి, జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ, స్థానిక సంఘ కార్యదర్శి కన్నం రమేష్, నాయకులు చేతి కృష్ణ, గోధుమల శ్రీనివాసరావు, సోమన బోయిన కుమారస్వామి, అంబటి రఘుబాబు, వడ్డెబోయిన బిక్షపతి, పిల్లి ఐలేష్, చేతి శ్రీనివాస్, పిల్లి బయన్న, బిజ్జ నరసింహస్వామి, నరుగుల ఆనంద్, మైస నవీన్, అంబటి నవీన్, నరుగుల బలరాం శంకర్, తవిడబోయిన రవి, పిల్లి వీరాస్వామి, అంబటి చిరంజీవి, పరి సతీష్, భైరి కొమ్ములు, పూజారి రాజు, కన్నం సందీప్, పిల్లి సుబ్రహ్మణం మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాల జాతర

పాల్వంచ టౌన్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:
పాల్వంచ పట్టణంలోని గాంధీనగర్ 5వ వార్డులో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. వార్డు ప్రజలతో పాటు పట్టణంలోని మహిళలు బోనాలు సమర్పించేందుకు తరలి వచ్చారు. డప్పు వాయిద్యాలతో, మేళతాళాలు, నృత్యాలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతీ ఏటా అమ్మవారికి శ్రావణమాస బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.








## కోల్‌మైన్స్ దగ్గరలో బెల్ట్‌షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు**

**సామాజిక కార్యకర్త బాబూరావు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 25 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కోల్‌మైన్స్ సమీపంలో బెల్ట్‌షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు ఆదివారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియాలో కోల్‌మైన్స్‌కు దగ్గరగా బెల్ట్‌షాపులు ఏర్పాటుచేయడం వలన అనేకమంది మద్యం సేవించి రోడ్డుప్రమాదాల భారినపడుతున్నారని, డ్యూటీలకు హాజరయ్యే సింగరేణి ఉద్యోగులు ప్రమాదాల్లో గాయాలపాలవుతున్నారని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## బాలవెలుగు విద్యార్థులకు వితరణ

**- రూ.2.10లక్షల నిత్యావసర సరుకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 25 :*



మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలోని బాలవెలుగు విద్యార్థులకు ఆదివారం శ్రీనివాస మునుస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శరత్ ఆధ్వర్యంలో రూ.2లక్షల 10వేల విలువగల నిత్యావసర సరుకులను అందజేశారు. నిరుపేద విద్యార్థుల చదువుకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు భవిష్యత్తులో పూర్తిస్థాయిలో కృషిచేస్తామని ట్రస్ట్‌చైర్మన్ డాక్టర్ శరత్ అద్దంకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌సభ్యులు వెంకటేశ్వర్లు, సురేష్, పాఠశాల నిర్వాహకుడు జగన్మోహన్‌రెడ్డి, దుర్గ్యాల సుధాకర్, జంపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్వోలు ఇంటింటి సర్వే

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 25 :*



మణుగూరు మండల కేంద్రంలో కొత్తఓట్ల నమోదు, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, సవరణ, ఓటుబదిలీ తదితర సేవల కోసం బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహించారు. పిన పాక నియోజకవర్గంలోని అన్ని పోలింగ్‌బూత్‌లలో ఇంటింటి సర్వే నిర్వహి స్తున్నట్లు మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సర్వే విషయంలో ఓటర్లకు బీఎల్వో లు సహకరించ కుంటే తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సామాజిక సేవకులు నాసర్‌పాషాకు సేవారత్నా అవార్డు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 25 :*



మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి సభ్యులు, ప్రముఖ సామాజిక సేవకులు, కార్మిక నాయకులు ఎస్డీ.నాసర్‌పాషాకు బహుజనసాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవారత్న నేషనల్ అవార్డు ప్రకటించి ఆదివారం హైదరాబాద్‌లో సంస్థ బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతులమీదుగా నాసర్‌పాషాకు ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ అవార్డును సెప్టెంబర్ 5న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో నిర్వహించే కాన్ఫిరెన్స్‌లో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## చిల్డ్రన్‌పార్కులను అభివృద్ధి చేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 25 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ, బాంబేకాలనీలోని చిల్డ్రన్‌పార్కులను అభివృద్ధి చేయాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం పీవీకాలనీ, బాంబేకాలనీలోని చిల్డ్రన్‌పార్కులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలోని చిల్డ్రన్‌పార్కులు అధ్వాన్నంగా తయారయ్యాయని వాటిని యాజమాన్యం పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం పిల్లలను దృష్టిలో పెట్టుకొని పార్కులను అభివృద్ధి చేయాలని, ఆటవస్తువులను ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

## విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలి

**- సామాజిక కార్యకర్త కర్నె రవి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 25 :*

పినపాక ఏజెన్సీలో విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులపట్ల ప్రతిఒక్కరు జాగ్రత్తగా ఉండాలని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో సీజనల్‌వ్యాధులతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పినపాక ఏజెన్సీలోని అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కువగా వైరల్‌ఫీవర్‌తో పాటు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాల భారిన ప్రజలు పడ్డారని అన్నారు. ఏ ఒక్క గ్రామంలో కూడా పారిశుధ్యపనులు నిర్వహించడం లేదని దోమలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామాల్లో పారిశుధ్యపనులపై దృష్టిపెట్టి ప్రజలను కాపాడాలని ఆయన కోరారు.



## రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*అశ్వాపురం,ఆగష్టు25,ప్రభాతవార్త.*



మండలకేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో శనివారం సాయంత్రం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు గోపికల వేషధారణలతో సందడి చేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఏకాగ్రత, భక్తి, భావం పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు. పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై హైడ్రా చర్యలు అభినందనీయం

*అశ్వాపురం,ఆగష్టు25,ప్రభాతవార్త.*



హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ఆధ్వర్యంలో మహానగరంలోని వేలాది ఎకరాల ప్రభుత్వభూములు చెరువులు కుంటలు వక్ఫ్ దేవాదాయ భూములు పార్కులు నాలాలు ఇనాం భూములను ఆక్రమించుకొని అక్రమార్కులు నిర్మించిన కట్టడాలను కూల్చివేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య తెలిపారు. ఆదివారం ఆయన మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ హైడ్రాను గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలకు, జిల్లా, మండల కేంద్రాలకు విస్తరింపజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాష్ట్రప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రాలలో కలెక్టర్ లేదా ప్రత్యేక అధికారులను నియమించి ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నిర్మించిన కట్టడాలను కూల్చివేసి ఆక్రమణకు పాల్పడ్డవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

## ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అడహక్ కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్,ఆగష్టు25,ప్రభాతవార్త*



జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో బోధిస్తున్న టీచర్లు ఆదివారం జిల్లా అడహక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా గందు మురళి, ప్రధాన కార్యదర్శిగా చేపూరి రవి, కోశాధికారిగా మాశెట్టి రాంబాబు, ఉపాధ్యక్షులుగా కావటి లక్ష్మణ్, ఎ.రాజశేఖర్, ఎస్.కె గౌస్‌పాషా, సుధాకర్, సంయుక్త కార్యదర్శులుగా జి.అశోక్, కుమార్, యాకయ్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా శరత్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గందు మురళి మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమిస్తానని, ప్రైవేట్ టీచర్లకు ఏ ఇబ్బంది కలిగిన వారి వెన్నంటు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడే శ్రీకృష్ణజన్మష్టమి

*మహబూబాబాద్,ఆగష్టు25,ప్రభాతవార్త*

శ్రీ కృష్ణ జన్మష్టమిని ప్రతియేటా శ్రావణమాసం కృష్ణపక్షం ఎనిమిదవ రోజును జరుపు కుంటారు. శ్రీకృష్ణ జన్మదినం యాదవులు ప్రత్యేక వేడుకగా నిర్వహించుకుంటారు. ఈ రోజున ఉట్టికొట్టె పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ పర్వదినం సందర్భంగా చిన్నారులు శ్రీకష్ణుని వేషాధారణలు, బాలికలు గోపికమ్మల వేషాధారణలతో అలరిస్తారు. శ్రీకృష్ణ జయంతిని గోకులాష్టమి అని కూడా పిలుచుకుంటారు.

# కుట్రపూరితంగా అభాసుపాలు చేయాలని చూశారు

## -డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వర్‌రావు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సొసైటీ డైరెక్టర్‌గా 1992 నుంచి సొసైటీ అభివృద్ధికి మాత్రమే కృషి చేశానని సొసైటీని మోసం చేయాల్సిన అవసరం లేదని డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం మణిక్యారంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 22వ తేదీన తమ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు సొసైటీ ద్వారా ఎరువుల బస్తాలను కొనుగోలు చేశారని కొనుగోలు చేసిన బస్తాలను గ్రామానికి తీసుకొచ్చిన సమయంలో వర్షం పడుతున్న సమయంలో తమ గోదాములో దింపుతామని పేర్కొనడంతో తాను మొదలుగా వద్దాన్నానని కానీ రైతులందరూ కలసి అడగడంతో గోదాములో దింపుకోమని చెప్పానన్నారు. ఈ క్రమంలో ఎరువుల బస్తాలకు సంబందించి తాను సొసైటీ నుంచి అక్రమంగా తరలించానని సొసైటీని మోసం చేశానని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మొదటిగా సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సమయంలో సొసైటీ ఆదాయం 15 లక్షలుగా ఉందని ఆ ఆదాయాన్ని మూడు సంవత్సరాలలో కోటి ఇరవై లక్షలకు పెంచానన్నారు. అంతే కాకుండా రైతులకు మేలు చేసే క్రమంలో అనేక మంది రైతులకు రుణాలను సైతం ఇప్పించానని ఏ ఒక్కరి వద్ద కూడా రూపాయి లంచం తీసుకున్న దాఖలాలు లేవని స్పష్టం చేశారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే కొంత మంది పేరు ప్రతిష్టలను దెబ్బతీసేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. తాను అక్రమాలకు పాల్పడ్డట్టు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. 70 ఎరువుల బస్తాలకు సంబందించి పూర్తిగా రైతులవని ఆధారాలున్నాయని రైతుల వద్ద ఉన్న రశీదులను సైతం చూపించారు. తనను అబాసుపాలు చేయాలని చూసిన వారిని న్యాయపరంగా ఎదుర్కొంటాన్నారు.

# సిఐటీయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ప్రథమ మహాసభ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:




తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటీయూ ప్రథమ మహాసభ ఏలూరు భవన్‌లో ఇల్లెందు డిపో ప్రథమ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో బాగంగా ముందుగా కార్యాలయం ఆవరణలో మహాసభ జెండాను ఎస్‌డబ్ల్యూ సినియర్ సభ్యులు ఎం.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఐనాల రాంబాబు ప్రాంగణంలో జరిగిన ప్రథమ మహాసభలో సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి పొల్గొని మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కొత్త చట్టాలతో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ తమ రాజకీయ లబ్ది పొందుతుందని అన్నారు. హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని తెచ్చి డ్రైవర్లకు రక్షణ లేకుండా చేస్తుందని అన్నారు. అనతరం ఎస్‌డబ్ల్యూ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు మాట్లాడుతూ ఇల్లెందు డిపో సాటిలైట్ డిపోగా ఉందని అవసరాలకు అనుగునంగా పూర్తిస్థాయి డిపోగా అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. కార్మికులకు రెస్ట్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని హెచ్‌ఎస్‌డి ఆయిల్ బంకును ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డిపోలో సైకిల్ స్టాండ్‌ను ఏర్పాటు చేయాలని ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను చెల్లించాలని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని పూర్తిస్థాయిలో మహిళలు వినియోగించుకునేలా చుట్టుపక్కల ప్రాంతాలకు పల్లెవెలుగా, ఎక్స్‌ప్రెస్‌లను విస్తరించాలని పేర్కొన్నారు. అంతే కాకుండా ఇల్లెందు డిపో నుంచి మిర్యాలగూడ, మణుగూరు, హనుమకొండ, భద్రాచలం, విజయవాడ ప్రాంతాలకు సర్వీసులను నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి, రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రాంబాబు, సుధాకర్, అబ్దుల్ నభి, తాళ్లూరి కృష్ణ, బాబు, ఉపేంద్ర, అంజి, నాగరాజ,ఐవీలు, పిఎల్ రావు, జాకబ్, సైదమ్మ, అలి, భిక్షమయ్య, వేణు, సురేశ్, శైలజ, మహేశ్వరి, చైతన్య పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న చైర్మెన్

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని పలు శుభకార్యాల్లో ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు హాజరయ్యారు. ఇల్లెందు పట్టణంలోని 22వ వార్డుకు చెందిన పాత్రికేయుడు కొర్లపాటి కిరణ్ కుమార్తె ఓణీల అలకంరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# ఆవాజ్ ఆధ్వర్యంలో ముగ్దూం మోయినుద్దీన్ వర్ధంతి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ సాయుధరైతాంగ పోరాటంలో ముగ్దూం మోయినుద్దీన్ చేసిన సేవలు, పోరాటాలు మరువలేనివన్నారు. ముగ్దూం మోయినుద్దీన్ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలకు అనుగనంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిష్టు పార్టీ అభ్యున్నతికి ప్రజల సమస్యలపై అనేక పోరాటాలను చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆయూబ్, నజీర్, హుస్సేన్, ఆలేటి కిరణ్, మన్యం మోహన్‌రావు, తాళ్లూరి కృష్ణ, సంధ్య, పీఎల్‌రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారికి ఘనంగా సన్మానం

ఇల్లెందు,ప్రభాతవార్త:



ఇల్లెందు, టేకులపల్లి వ్యవసాయ ఏడీఏగా ఏడు సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై ఖమ్మంకు వెళ్తున్న ఏడీఏ వాసవి రాణిని ఇల్లెందు మండల ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా, పూలమాలలు, జ్ఞాపికతలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల ఫెర్టీలైజర్స్ అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వర్‌రావు, నాళ్ల సోమసుందర్, రామలింగయ్య, మండల డీలర్లు పాల్గొని మాట్లాడారు. 7 సంవత్సరాలుగా ఏడీఏగా రెండు మండలాల రైతులకు అనేక సలహాలు, సూచనలను ఇస్తూ రైతుల సంక్షేమా కార్యక్రమాలపై అవగాహన కల్పించారని అన్నారు.

# వనభోజనాలల్లో.... వన దేవత ప్రత్యేక పూజలు

కారేపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త :

కారేపల్లి శ్రీ వెంకటసాయి నగర్ కాలనీ వాసులు ఆదివారం స్దానికంగా ఉన్న సింగరేణి టౌన్‌షిప్‌లో వన భోజనాలకు వెళ్ళారు. చిన్నారులు, మహిళలు, పెద్దలందరూ ఆటపాటలతో సంతోషంగా గడిపారు. అక్కడే వంటావార్పు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. అంతుకు ముందు వన దేవతకు ప్రత్యేక పూజలు చేసి వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు పండాలని, పశుపక్షాదులు చల్లగా ఉండాలని వన దేవతలను కొలిచారు. వనభోజనాల్లో కాలనీవాసులు ఈసం భాస్కర్, ధనసరి సమ్మయ్య, పూణేంన శివరాం, రామారావు, రవి, భరత్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రమాదేవి, రోహిత, ఉష, ఈశ్వరి, అన్నపూర్ణ, లక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.




# అపోహలు వద్దు ఐక్యతతోనే ముందుకు

## పార్టీ బలోపేతంలో అందరూ సమానమే

## ఎమ్మెల్యే మాస్ లీడర్, కాంగ్రెస్ నేతలు

## ఇమ్మడి, పగడాల మంజుల నేతలు

కారేపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త :



పార్టీ ప్రయోజనాలే ప్రధానమని నేతలు, కార్యకర్తలు ఏలాంటి అపోహాలకు గురికావద్దని ఐక్యతతోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేద్దామని మాస్ నాయకుడు వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలోనే మండల కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పగడాల మంజుల ఆదివారం పేర్కొన్నారు. సింగరేణి మండలం గేట్ కారేపల్లిలో కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... ప్రజా ప్రయోజనాలే పార్టీ ఏజెండాని సీనియర్, జూనియర్ అనే భేదాభిప్రాయాలకు అవకాశం లేదన్నారు. పార్టీ శ్రేయస్సు కోసం పాటుపడే ప్రతి నాయకుడికి పార్టీ పదవులు లభిస్తాయని, సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులలో మొదటి ప్రాధాన్యత కల్పించబడుతుందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో మండలం నుండి 5వేలకు పైగా మెజార్టీ లభిస్తే అదే పార్లమెంట్ అభ్యర్ధి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధికి 15వేలకు పైగా మెజార్టీ లభించిందని గుర్తు చేశారు. సమిష్టి కృషితోనే కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీ లభించిందన్నారు. స్దానిక సంస్ధల ఎన్నికలలో కూడా ఇదే విధంగా పనిచేసే మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ లభించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుల సమాలోచనల కనుగుణంగా ఎమ్మెల్యే ఆదేశానుసారం ముందుకు కొనసాగుతామని పార్టీ తీసుకునే ఎమ్మెల్యే ఆదేశానుసారం ముందుకు కొనసాగుతామని పార్టీ తీసుకునే నిర్ణయాలు అందరికీ వర్తిస్తాయని, ముందుండి పార్టీని నడిపిస్తే తాము వెనక నుండి నడవడానికి సిద్దంగానే ఉన్నామని అన్నారు. త్వరలోనే మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్దానిక సంస్ధలకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంగా తయారైందని ఈ అవకాశాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్తలు గమనించి స్దానిక సంస్ధల ఎన్నికలలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయానికి పాటుపడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్, కోటి అప్పారావు, పరస సనత్‌కుమార్, దుగ్గినేని శ్రీనివాసరావు, అజ్మీర నరేష్ నాయక్, గుగులోతు భీముడు, దేగల ఉపేందర్, బానోతు హీరాలాల్, సైదులు, తోటకూరి రాంబాబు, సాయిని తిరుపతయ్య, బోడ సెట్రం, వాంకుడోత్ గోపాల్‌నాయక్, బట్టు నర్సయ్య, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కనీస వేతన చట్టం అమలులో విఫలం

## కార్మిక హక్కులకై పోరాడేది ఏఐటియుసి ఒక్కటే - ఏఐటియుసి 3 వ మహాసభలో జిల్లా ప్రధానకార్యదర్శి నరాటి

*దమ్మపేట రూరల్ ,ఆగస్టు 25 ప్రభాతవార్త :*

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగాలను పూర్తిగా విస్మరించిందని, వారికి అందించాల్సిన కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలను అందించడంలో కేంద్రంలో నరేంద్ర మోడి ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమయ్యాయని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ విమర్శించారు. ఆదివారం స్థానిక మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుంకుపాక ధర్మ ఆధ్యక్షతన నిర్వహించిన ఏఐటియుసి మూడవ మండల మహాసభలకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమరుడైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ప్రాంతంలో అనేక



ఉద్యమాలు చేపట్టి అసంఘటిత రంగ కార్మికులను సంఘటిత పరిచి వారి సాధారణ సమస్యలపై పోరాడిన కామ్రేడ్ ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క యార్లగడ్డ భాస్కరరావు మాత్రమే అన్నారు. ఆయన లేని లోటు పార్టీలో ఉన్నప్పటికీ కార్మికులకు అండగా ఏఐటియుసి అన్ని సమయాలలో ఉంటుందన్నారు. ఇటీవల జరిగిన కేంద్ర రాష్ట్ర బడ్జెట్ లో కార్మికులకు ఏవిధమైన బడ్జెట్‌ను కేటాయించక పోవడం దురదృష్టకరం అన్నారు. ఓట్లు వేయడానికి మాత్రమే కార్మికులు అవసరం తప్పా, వారి కి కనీస వేతనాలు కల్పించాలనే స్పృహలేని నాయకులు రాజ్యమేలుతున్నారని ఆవేదన చెందారు. దాదాపుగా రాష్ట్రంలో లక్షలాది మంది వివిద రంగాలలో వెట్టి చాకిరి చేస్తున్న కార్మికులు చాలీ చాలని జీతాలతో బ్రతుకు పోరాటం





చేస్తున్నారని గుర్తు చేశారు. దేశంలో 2015 -16 నుండి 2022-23 మధ్యకాలంలో 63 లక్షల అసంఘటిత కార్మికరంగ సంస్థలను మూయించడంతో 1.6 కోట్లమందికి ఉద్యోగాలు పోయి, దిక్కుతోచని స్థితిలో ఉండటానికి కేంద్రం కారణం కాదా..? అని ప్రశ్నించారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, బికెఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్,యం.డి యూసఫ్ మాట్లాడుతు ప్రతి నిత్యం రెక్కలపై జీవిస్తున్న హమాలీ వర్కర్స్, పంచాయితీ వర్కర్స్,అంగన్‌వాడీ,బిల్డింగ్ వర్కర్స్,ఆశాలు, ఏఎన్ఎం,మధ్యాహ్న భోజన వర్కర్లు, గ్రామదీపికలు వెట్టి చాకిరి చేస్తున్నారని, ప్రభుత్వం వారిని గుర్తించి కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు అదేశాను సారం ప్రతి కార్మికుడికి కనీస వేతన చట్టం అమలు ప్రకారం నెలకు 26 వేల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడేది కేవలం ఏఐటియుసి ఒక్కటే అన్నారు. అనేక పోరాటాల ఫలితంగానే నేడు పంచాయితీ కార్మికులకు 9000, మధ్యాహ్న భోజన కార్మికులకు 1000 నుండి 3000 లకు , గ్రామదీపికలకు 3000 నుండి 5000 లకు పెరిగాయని గుర్తు చేశారు. అంతేగాకుండా బిల్డింగ్ , హమాలీ వర్కర్స్ కు ఉచిత ఆరోగ్య భీమా, కుటుంబ భరోసా పథకం ద్వారా కుటుంబ సభ్యులకు భరోసా వంటి పథకాలను సాధించామని అన్నారు. పెంచిన జీతాలను రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా ప్రతినెలా అందించడంలో పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు. పంచాయితీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పందేటి చెన్నారావు మాట్లాడుతూ దాదాపుగా మూడు నెలలుగా జీతాలు రాక పంచాయితీ కార్మికులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి బెజవాడ రాము,మండల సహాయ కార్యదర్శులు బత్తుల సాయి, యార్లగడ్డ మణికంఠ,శ్రీమన్నారాయణ, బసవయ్య, ప్రభాకర్, కోకిలంపాటి వెంకట్,జానీబి, నాగమణి, కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణించేది ఎట్టా..?

## ఆదమరిస్తే అంతే..!!

## కోతకు గురైన రోడ్లకు మోక్షం ఎప్పుడో!!

## ప్రమాదకరంగా రాచూరుపల్లి రహదారి

*దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చేరుకొనే ఆర్అండ్‌బి రోడ్డు తీవ్రంగా కోతకు గురై ప్రమాదకరంగా మారింది. గత 20 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రం దమ్మపేట నుండి రాచూరుపల్లి వెళ్ళే మార్గం వరద దాటికి తీవ్రంగా కోతకు గురైంది. అటువైపుగా నిత్యం అనేక వాహనదారులు ప్రయాణిస్తుంటూ ఉంటారు. రోడ్డు దాదాపు 10 అడుగుల లోతు మరియు సగానికి పైగా కోతకు గురైన ఆర్అండ్‌బి రోడ్డు తీవ్ర ప్రమాదకరంగా మారింది. ఏ మాత్రం ఆదమరిచిన ఇక అంతే సంగతులు. స్థానికులు కొందరు కోతకు గురైన ప్రాంతాల్లో రాళ్ళు, ఇసుక బస్తాలు నామమాత్రంగా పెట్టారు. కోతకు గురైన, కొట్టుకు పోయిన రోడ్లు, సైడ్ బర్మ్‌లను అధికారులు, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ కూడా పరిశీలించడం జరిగింది. అయినప్పటికి నేటి వరకూ సైడ్‌బర్మ్‌లు, కొట్టుకుపోయిన రహదారికి మరమ్మత్తులు చేసిన పాపాన లేదు. దీంతో వాహన దారులు అటువైపుగా వెళ్ళాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎదురుగా భారీ వాహనం వస్తే కొన్నిచోట్ల తప్పించుకునే అవకాశం కూడా లేకుండా పోయింది. అసలు వర్షాలు పడుతున్న క్రమంలో





ఏమాత్రం భారీ వర్షం పడిన పలుచోట్ల రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని అప్పుడు పూర్తిగా మా గ్రామాలకు రోడ్డు లేకుండా పోతుందని ఆ ప్రాంత గ్రామాల వాసులు వాపోతున్నారు. రోడ్డు కోతకు గురై, కొట్టుకు పోయి దాదాపు మూడు వారాలు కావస్తున్నా అధికార యంత్రాంగంకు చీమకుట్టినట్లు కూడా లేదని పలువురు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో రాత్రి సమయంలో వెళ్ళాలంటే ఇక చెప్పక్కర్లేదు. ఏ మాత్రం అదుపుతప్పినా వారికి అదే చివరి చూపుగా మారే అవకాశం ఉందని పలువురు చెప్పడం చూస్తుంటే రాచూరుపల్లికి వెళ్ళే రహదారి పరిస్థితి ఏ స్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ మార్గంలో ఓ చోట కల్వర్టు ఉన్న ప్రాంతంలో కూడా వర్షం ధాటికి రోడ్డు కొట్టుకు పోయి ప్రమాదకరంగా మారింది. పలు గ్రామాలకు అనుసంధానంగా ఉండే ఈ మార్గం ప్రమాదకరంగా ఉన్న నేపద్యంలో అధికారులు ఇటువైపు ఓ కన్ను వేసి పెను ప్రమాదం జరగకముందే ఈ రోడ్డుపై సైడ్‌బర్మ్‌లు పూడ్చి కొట్టుకుపోయిన రహదారిని మరమ్మత్తులు చేయాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యం 6 సిబ్బంది సస్పెండ్

### జిల్లా అధనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఆసుపత్రి ఇంచార్జి సూపరిండెంట్ మంగ్తా నాయక్

*దేవరకొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త:*

విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో పాటు విచారణలో విధులకు గైర్హాజరైనట్లు తేలడంతో దేవరకొండ పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 4శానిటరీ సూపర్వైజర్లు ఏ. అభిషేకం, జి.అజయ్ కుమార్, ఎస్. అమృత, జె.సీతారాం నాయక్, 2 శానిటరీ వర్కర్లు జ్యోతి, పి. కృష్ణనిమ అను సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు ఆస్పత్రి ఇంచార్జి సూపరిండెంట్ డాక్టర్ మంగ్తా నాయక్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం జిల్లా అధనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేయడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండడంతోపాటు ఆసుపత్రి ప్రాంగణంలో దుర్వాసన వెదజల్లి చెత్త కనిపించింది. సిబ్బంది పనితీరు సరిగా లేకపోవడంతో ఇష్టారీతిని వ్యవహరిస్తూ విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించారనే విషయాన్ని గుర్తించిన అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు డాక్టర్ మంగ్తా నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.





## ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే

*దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:*





మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతీ రోజు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వ హిస్తున్నారు. అశ్వా రావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆది నారా యణ నియోజక వర్గంలోని పలు గ్రామాల నుండి పలు సమస్య లతో వచ్చిన ప్రజల నుండి దర ఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కా రానికి కృషి చేశారు. సత్వరమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్క రించాలని ఆదేశాలు జారీ చేశారు. వీటితో పాటు పలు అనారోగ్య సమ స్యలు, పిల్లల చదువుల నిమిత్తం వచ్చిన వారందరి సమస్యలు ఓపికగా విని పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నవారిని పరామర్శించి పూర్తి వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం చేపించడానికి సహకరిస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలునాయక్

*దేవరకొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త:*

పట్టణంలో ముత్యాలమ్మ బజార్‌లో పెద్దమ్మ తల్లి అమ్మవారిని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ, మాజీ ఎంపిటిసి నల్లగాసు జాను యాదవ్, నాయకులు నాయిని మాధవరెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, శ్రీశైలం యాదవ్, కిన్నెర హరికృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త*



ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇదేమీ దౌర్భాగ్యం...

**తాళాలు వేసి ఉంటున్న పీహెచ్‌సీలు**

**కంటికి కనిపించని వైద్య సిబ్బంది**

**విజృంభిస్తున్న విష జ్వరాలు**

**ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా...?**

**గ్రామాల్లో ఇంటింటికి జ్వర పీడితులే....**

**ప్రభుత్వ వైద్యులు... ఎక్కడ..?**

**పీహెచ్‌సీలకు పల్లె దవాఖానాలను తలుపులు తెరుచుకోని దుస్థితి...**

**పట్టించుకోని అధికార యంత్రాంగం..!**

**జ్వరంతో ఇద్దరు మృతి...**

**భయంతో వణికి పోతున్న ప్రజలు...**



*కొణిజర్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ వైద్య ఆరోగ్య శాఖలను అనునిత్యం సమాయత్తం చేస్తూ విదులు పట్ల ఎక్కడా అసత్వానికి తావు లేకుండా ఆయా శాకల అధికారులు, వైద్యులు, సిబ్బందికి దిశా నిర్ధేశం చేస్తుంటే మరోవక్క ప్రభుత్వ వైద్యశాలల వైద్యులు మాత్రం తూతూ మంత్రంగా ప్రజలకు వైద్యం అందించి చేతులు దులుపుకోవడమే కాక, కనీసం సమయపాలన కూడా పాటించకుండా మధ్యాహ్నం 12గంటలకే అంతా అయిపోయినట్లు వైద్యులు మాత్రం పీహెచ్‌సీలకు, పల్లె దవాఖానాలకు తాళాలు వేసి డ్యూటీ ముగించుకొని కంటికి కనిపించకుండా పోతున్న వైద్యులు, మరో ప్రక్క వైద్యం కోసం వచ్చిన రోగులు మాత్రం ఇదేమి దౌర్భాగ్యమని ముక్కున వేలేసుకుంటున్న దుస్థితి. కొణిజర్ల మండలంలో ఆదివారం చోటుచేసుకున్న పరిస్థితి పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.... ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వైరస్ జ్వరాల భారిన పడి ప్రజలు అల్లాడుతూ... ఈ వైరల్ గండం గట్టేక్కేదెట్ల దేవుడా అని మొరపెడుతూ... వైద్యం కోసం ప్రైవేట్ వైద్యశాలలను ఆశ్రయిస్తూ బెడ్లు సరిపోక కిక్కిరిసిన పరిస్థితి కనబడుతుండగా, కొణిజర్ల మండలంలో గత నెల రోజులుగా ఒక్కో ఇంటికి ఇద్దరు ముగ్గురు చొప్పున ప్రతి రోజు వందల సంఖ్యలో వైరస్ జ్వరాలు బారిన పడి మూలుగుతూ చికిత్స కోసం ప్రైవేట్ వైద్యశాలలకు పరుగులు పెడుతున్న దుస్థితి నెలకొన్నది. ఇదిలా ఉండగా ప్రభుత్వ వైద్యుల లెక్క ప్రకారం ప్రస్తుత నెలలో 3 డెంగ్యూ కేసులు నమోదు నమోదైనవని ఇది తెలపగా, ప్రైవేట్ వైద్యశాల ప్రకారం ఒక్కో గ్రామంలో 3 నుండి 5 వరకు డెంగ్యూ కేసులు నమోదవుతున్నట్లు సమాచారం. గత 10రోజుల వ్యవధిలో మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వైరల్ జ్వరం బారిన పడి వైద్య చికిత్స పొందుతూ మరణించడంతో ఒక్కసారిగా ప్రజలు భయాందోళనతో వణికిపోతున్న పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. ప్రభుత్వం మండల పరిధిలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం కోసం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కలిగించే సదుద్దేశ్యంతో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వాటికి అనుబంధంగా పల్లె దవాఖానాలు కూడా ఆయా గ్రామాల్లో కొలువుదీరి ఉండినా కూడా సంబందిత వైద్యాధికారులు, సిబ్బంది తూతూ మంత్రంగా వైద్యం అందించి ఏదోలా రోజు గడిచిపోయిందన్నట్లు వ్యవహరిస్తూ అంతా నా ఇష్టం అనేలా సమయపాలన పాటించకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పరిస్థితి ఆదివారం నెలకొంది. ఉదయం 11గంటలకే కొణిజర్ల ప్రాథమిక ఉప కేంద్రంలో వైద్యులు, సిబ్బంది లేక తాళం వేసి ఉండడం, మరో పీహెచ్‌సీ పెద్దగోపతిలో స్థానిక వైద్యులు, సిబ్బంది లేక తలుపులు మూసి ఉండడం మరోవక్క పల్లె దవాఖానాలకు తాళాలు వేసి ఉండడం గమనార్హం. వైద్యం కోసం వచ్చిన ప్రజలు ఇదేమి దౌర్భాగ్యమని ముక్కున వేలేస్తూ ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం ఈ స్థాయిలో ఉందా...? అంటూ విమర్శిస్తున్న దుస్థితి. ఇలా సమయ పాలన పాటించకుండా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిసూ ఉండడం. ఇట్టి తంతు మొదటి సారైనా లేక నిత్యం పరిపాటిగా జరుగుతూనే ఉందా..? అనేది చర్చ, లేదా పై అధికారుల పర్యవేక్షణ మరిచారా..? అనే సందేహం కూడా రాక మానదు. అటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పనిచేయు వేళలు ప్రతి రోజు అనగా సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అలాగే ఆదివారం కూడా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అధికారులు సిబ్బంది ఖచ్చితంగా తమ తమ విధులు నిర్వర్తించాలనే నిబంధనలున్నా... అది నోటీస్ బోర్డులకే పరిమితమైందన్నట్లు ప్రస్తుతం నెలకొన్న తీరు. ఏది ఏమైనా కూలి నాలి చేసుకొని జీవనం కొనసాగిస్తున్న పేద ప్రజలు తమ కడుపు నింపుకోవడానికే సరిపడ పైసలు లేక పస్తులు ఉంటున్న పరిస్థితి నేటి సమాజంలో నేటికి కనబడుతున్న సత్యం. అలాంటి పేద ప్రజలకు రోగం వస్తే ప్రభుత్వ వైద్యశాలలే చివరి దిక్కు, లేదంటే పైసలు లేక ప్రాణాలు పోగొట్టుకునే దుస్థితి కూడా లేకపోలేదు. ప్రస్తుత వర్షాల కారణంగా గ్రామాల్లో విపరీతంగా దోమలు ప్రబలి ప్రజలపై స్వైర విహారం చేయడంతో విష జ్వరాలు ప్రబలుతుండడంతో సంబంధిత అధికారులు స్పందించి వైద్యులు సమయపాలన పాటించే విధంగా తగు చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యం చేస్తూ వారిని పూర్తి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది ఆరోగ్య భారత్‌ను సాధించాలని పలువురు రోగులు, ప్రజలు కోరుకుంటున్నారు.

## కోడి పందెం రాయుళ్ళు అరెస్ట్

**ఎస్సై సూరజ్**


*కొణిజర్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త :*

కొణిజర్ల మండల పరిధిలో గుబ్బగుర్తి గ్రామ శివారు ఎన్ఎస్పీ కాల్వ పరిసర ప్రాంతంలో కోడి పందేలు ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆదివారం స్థానిక కొణిజర్ల ఎస్సై జి సూరజ్ తన సిబ్బందితో వెళ్ళి కోడి పందేలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేసి పందెం రాయుళ్ళను ఆరెసునటట చేశారు. ఈ దాడిలో 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొనగా 15మోటార్ సైకిళ్ళలను, 8కోళ్ళను, రూ. 2వేలు నగదును పట్టుకోవడం జరిగిందని పోలీస్ వారు తెలపగా అరెస్ట్ అయిన వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... ప్రజలు ఎవరైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపి ప్రజలందరూ సేవా భావమును అలవర్చుకొని, సమాజహితానికి పాటుపడాలని ఆకాంక్షించారు.



## శ్రీపరివార్ యోగ ఆధ్వర్యంలో జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కొట్టే సతీష్‌కు సన్మానం

*కాటారం, ఆగస్టు 25, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని స్థానిక బిఎల్ఎం గార్డెన్‌లో ఆదివారం శ్రీ పరివార్ యోగ సాధన శిబిర బ్రహ్మ ఉపదేశంలో భాగంగా హనుమకొండ, నర్సంపేట, రేగొండ, పాలకుర్తి, గొర్లవీడు, మహాదేవపూర్, కాటారం, భూపాలపల్లి నుండి వచ్చిన యోగా సాధకుల సమక్షంలో కాటారం మండలకేంద్రానికి చెందిన స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కొట్టే సతీష్‌ని శ్రీ పరివార్ యోగ సాధన బాపుజీలు స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాపూజీలు రామ్ బాపూజీ, సదానందం బాపూజీ, శ్రీనివాస్ బాపూజీ, మాధవచారి బాపూజీ, శంకర్ బాపూజీ, వంశీ బాపూజీ, గోపాల్ బాపూజీ, వనిత మాతాజీ, అధిక సంఖ్యలో సాధకులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*చిట్యాల, ఆగష్టు 25, ప్రభాతవార్త*



పరకాల మండలం కొకొండ గ్రామానికి చెందిన మంద ప్రియాంక భర్త సంతోష్ గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రియాంక మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 2009-10 పదవ తరగతి చదువుకుంది, తన స్నేహితులు ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు ఉపక్రమించారు. ఈమేరకు మృతుడు సంతోష్ సంవత్సరీకము సందర్భంగా 50కిలోల బియ్యం, రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కటుకూరి సునీల్, దాసారపు సృజన్, మాటూరి లవన్, కుషన్ బాబు, కటుకూరి రాజేందర్, పుల్ల రమేష్, గోపగాని నరేష్, కట్టగాని నవీన్, సునీత, కనకం కళ్యాణి, సుప్రీత, మమత, దీపిక, రమాదేవి, అశ్విని, శరత్, హరీష్, రజనీకర్ తదితరులు ఉన్నారు.

## సెప్టెంబర్ 1నుండి జాతీయ పశుగణన

**-జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గోపాలకృష్ణ మూర్తి**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 21వ జాతీయ పశుగణన ఈసంవత్సరం సెప్టెంబర్ 1నుండి డిసెంబర్ 31వరకు అన్ని గ్రామాలు, మండలాల్లో పశుగణన పశు సంవర్ధక శాఖ వారు చేపట్టడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి పశువులు, గొర్రెలు, మేకలు, పెంపుడు కుక్కలు మరియు ఇతర పశువుల వివరాలు సేకరిస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రేపటి నుండి ఉదయం 10గంటలకు కలెక్టరేట్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## 28న మల్లీఖార్జున స్వామి ద్వారం అలంకరణ ప్రారంభం

*కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని నస్తూర్‌పల్లి గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో ఈనెల28 బుధవారం ఉదయం 11:18నిమిషాలకు నూతన ద్వారం(దర్వాజ) అలంకరణ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ఆదివారం ప్రకటనలో పేర్కొంది. కావున గ్రామ పెద్దలు గుడి నిర్మాణానికి పెద్ద మనసుతో స్వచ్ఛంధంగా విరాళాలు అందజేసిన దాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ఆటో డ్రైవర్ల కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది గుడిమళ్ళ రవికుమార్ అన్నారు. మధ్యాహ్నం హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలు ఆర్థికంగా ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్నందున వారిని తక్షణం ఆర్థికంగా ఆదుకోవాలని, అందుకు తక్షణం ఆటో డ్రైవర్లకు ప్రతి ఏటా రెండు లక్షల ప్రకటించాలని, ఆటో డ్రైవర్ల సంక్షేమ కోసం రూ.వెయ్యి కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు ఐక్యంగా పోరడాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టియు అనుబంధ సంఘం మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఉయ్యాల ప్రవీణ్, బీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి హబీబ్, జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జరిపోతుల రవికుమార్ పాల్గొన్నారు.

# రుణమాఫీ.. రణమాఫీ..!




కల్లూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 0 నుండి లక్ష రూపాయలలోపు రుణమాఫీ కల్లూరు మండలంలో రణమాఫీగా మారింది. రుణమాఫీ పేరుతో బ్యాంకర్లు, ఉద్యోగులు రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ఉద్యోగులు వ్యవసాయదారులను పట్టించుకోవడం లేదంటున్నారు. లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ, కల్లూరు మండల బ్యాంకర్ల నివేదిక, కల్లూరులో ఉన్న ఆరు బ్యాంకులు, రైతుల నివేదిక, మొత్తం కల్లూరులో రైతులు 10536 మంది ఉండగా వీరిలో బ్యాంకు ఋణం తీసుకున్న రైతులు, రుణమాఫీ పొందిన రైతులు 4924 కాగా మిగిలిన రుణమాఫీ పొందని రైతులు 5612 మంది డిసిసిబి బ్యాంకు మినహాయించి, ఆరు బ్యాంకుల వివరాలు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ కల్లూరు, 3200 అప్పు తీసుకున్న రైతులు, రుణమాఫీ పొందిన రైతులు 1457, కల్లూరు ఎస్‌బిఐలో రుణం తీసుకున్న రైతులు 1000 మంది రుణమాఫీ పొందిన వారు 380 మంది రైతులు, కెనరా బ్యాంకులో రుణం తీసుకున్న ఖాతాదారులు 1000 మంది. రుణమాఫీ పొందిన రైతులు 509 మంది. కల్లూరు నాగార్జున గ్రామీణ బ్యాంకులో రుణము తీసుకున్న రైతులు 1836 మంది కాగా రుణమాఫీ పొందిన రైతులు 941 మంది. కల్లూరు మండలంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్న కోరుకొండిలో రుణం తీసుకున్న రైతులు 500 మంది కాగా, రుణమాఫీ పొందిన వారు 193 మంది. కల్లూరు మండలం చెన్నూరు గ్రామీణ బ్యాంక్ వ్యవసాయ రుణం తీసుకున్న రైతులు 3 వేల మంది కాగా, రుణమాఫీ పొందిన రైతులు 1444 మంది. ప్రతి రైతు కుటుంబమునకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ జరిపించి, మిగిలిన పైకమును ఆరు నెలల్లోగా రైతులు చెల్లించే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం, రైతులకు అందించాలని, రాష్ట్ర మంత్రులకు, రాష్ట్ర ముఖ్యమంత్రికి, మీడియా ద్వారా కల్లూరు మండల రైతులు కోరుతున్నారు.

# తల్లాడ పీఎస్ కల్లూరు డివిజన్‌కు బదిలి

## 37 సంవత్సరాల వ్యవధిలో డివిజన్ మార్పు

తల్లాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త




తల్లాడ మిలీనియం పోలీస్‌స్టేషన్ కల్లూరు డివిజన్‌కు బదిలీ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. మండల వ్యవస్థ రాకముందు తల్లాడ వైరా స్టేషన్ పరిధిలో ఉండగా సర్కిల్ మధిరలో, పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయం ఖమ్మంలో ఉండేది. 1987లో మండల వ్యవస్థ అమలయ్యాక తల్లాడ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు కాగా మధిర సర్కిల్ పరిధిలో ఉండగా 1994లో వైరాను సర్కిల్ చేసి తల్లాడను కలిపారు. 2000 సంవత్సరం అనంతరం వైరాలో సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయగా, తల్లాడ ను వైరాలో విలీనం చేశారు. ఆనాడు ప్రజల భాగస్వామ్యంతో తల్లాడలో పోలీస్‌స్టేషన్‌ను ఎస్పై ఎన్. వెంకటేష్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. గతంలో తల్లాడ మధిర నియోజకవర్గ పరిధిలో ఉండగా డిలిమిటేషన్‌లో భాగంగా 18 సంవత్సరాల క్రితం తల్లాడ మండలం సత్తుపల్లి నియోజకవర్గంలో కలిపారు. దీంతో ఉన్నతాధికారులు భారీ మార్పులకు శ్రీకారం చుట్టి తల్లాడ స్టేషన్‌ను డి కేటగిరిలోకి మార్చి కల్లూరు డివిజన్‌లోకి విలీనం చేస్తూ ఆదేశాలు రావడంతో పాటు మరో నాలుగు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లి నాటికి డి లిమిటేషన్‌లో తల్లాడ మండలం నియోజకవర్గంగా మారితే తిరిగి ఏ డివిజన్‌లోకి విలీనం చేస్తారో వేచి చూడాల్సి ఉంది. ఏది ఏమైనా ఉన్నతాధికారులు 18 సంవత్సరాల అనంతరం అసెంబ్లి పరిధిలో ఉన్న కల్లూరు డివిజన్‌లో విలీనం చేయడం ఒక రకంగా అభినందనీయమే కాని ఏసిపిను కలవాలంటే 45 కి.మీటర్లు వెళ్ళాల్సి రావడంతో ఒక రకంగా బాధ అని కూడా చెప్పవచ్చు.

# పటేల్ వసంతరావు ఇక లేరు


## పెద్ద దిక్కును కోల్పోయిన సత్తుపల్లి

సత్తుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలో పట్వారి వ్యవస్థలో పేరు గాంచిన మాజీ పటేల్ నరుకుళ్ల వసంతరావు (85) అనారోగ్య కారణాల వల్ల ఆదివారం తెల్లవారుజామున కాకర్లపల్లి రోడ్డులోని ఆయన నివాసంలో మృతి చెందారు.

పటేల్ పట్వారి వ్యవస్థ గత ఐదు దశాబ్దాల క్రితం పటేల్ పట్వారి వ్యవస్థలో తనకంటూ ఓ ముద్ర వేసుకొని అన్ని వర్గాల ప్రజల మనసుల్లో పేరు ప్రఖ్యాతలు సాధించడమే కాకుండా సత్తుపల్లి పట్టణంలో పెద్ద దిక్కుగా చెలామణి అవుతున్న పటేల్ వసంతరావు మృతితో సత్తుపల్లి ప్రజలు పెద్ద దిక్కును కోల్పోయినట్లయింది. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు నాడు పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేసేంత వరకు పటేల్ వసంతరావు ఆ శాఖలో తిరుగులేని వ్యక్తిగా విధులు నిర్వహించారు. అప్పటి నుండి గ్రామంలో ఏ చిన్న చిన్న కార్యక్రమాలైనప్పటికీ పార్టీలకు అతీయుతంగా ప్రజలకు పనులు చేస్తూ వచ్చేవారు. అలాంటి



వ్యక్తి మృతి చెందడంతో సత్తుపల్లి పట్టణంలో విషాదచాయలు నెలకొన్నాయి. పలువురి సంతాపం :

సత్తుపల్లి మాజీ పటేల్ వసంతరావు మృతి వార్త తెలియగానే మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డిసిసిబి డైరెక్టర్,సొసైటీచైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సొసైటి ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నర్సింహారావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ తదితరులు కాకర్లపల్లి రోడ్డులోని ఆయన స్వగృహానికి వెళ్లి వసంతరావు పార్థీవ దేహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. వెంట్లు ఉన్నారు.




## 29న ఎమ్మెల్యేచే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

తల్లాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త



ఈ నెల 27వ తేదీన తల్లాడ మండలానికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ వి. రవికుమార్ తెలిపారు. మంజూరైన లబ్దిదారులు తల్లాడలోని రైతు వేదిక వద్దకు హాజరు కావాలని కోరారు.

## బాల భారతిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

తల్లాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త



స్థానిక బాల భారతి విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో, నృత్యాలతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌విఆర్ హాస్పిటల్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలోని జూపల్లిహాస్పిటల్ రోడ్డులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త ఫైర్ వర్క్స్ వనమా వాసుచే నూతనంగా ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్‌ను రాష్ట్ర వ్యవసాయ సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు హాస్పిటల్‌ను సందర్శించారు. హాస్పిటల్‌లో వనమావాసు కుమారుడు డా. లక్ష్మణసాయి ఎండి. జనరల్ మెడిసెన్, డా. పాపిశెట్టి ప్రత్యూష (ఎండి, దర్మటాలజిస్టు )లచే నూతనంగా అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్‌ను సత్తుపల్లితోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజానికానికి భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయిలు ఆశా భావం వ్యక్తం చేశారు. హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన సెంట్రల్ ఆక్సీజన్, వెంటిలేటర్, 24 గంటల ఫార్మసీ ల్యాబ్, డిజిటల్ ఎక్సరే మరియు ఈసీజీ తదితర సౌకర్యాలను తమ హాస్పిటల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని డా లక్ష్మణసాయి, ప్రత్యూషలు వివరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయిదయానంద్‌లను ఎల్‌విఆర్ హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, చల్లగుండ్ల నర్సింహారావు, వినుకొండ కృష్ణ, ఉన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టండి

## -వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ పిలుపు

*నేలకొండపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):*





సమాజమే దేవాలయమని, సామాజిక సేవా కార్యక్రమాలను వాసవి క్లబ్స్ విస్తృతంగా చేపట్టాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వి106ఏఉమ్మడి ఖమ్మం జిల్లా సెకండ్ క్యాబినెట్ సమావేశం జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథి ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌లో ఈ ఏడాది రెండు వేల క్లబ్స్ పని చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు ప్రతి క్లబ్ సుమారు రూ.50వేల నుంచి లక్ష వరకు ఆయా క్లబ్‌ల స్థాయిని బట్టి సేవా కార్యక్రమాలు చేసారన్నారు. మార్చి నెలలో రూ.లక్ష 30వేల నోట్ బుక్స్ బీద విద్యార్థులకు దాదాపు రూ.25లక్షల విలువ గల నోట్ బుక్స్ ప్రతి యాక్టివ్ క్లబ్‌కు 100 నోట్‌బుక్స్ చొప్పున అందచేసామని ఆయన చెప్పారు. జూన్ నెలలో డాన్ టు డస్క్ ప్రోగ్రామ్ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఒక్కరోజు ఇంటర్నేషనల్‌లో ఉన్న ఆల్ క్లబ్స్ సేవా కార్యక్రమం జరిగిందన్నారు. దాదాపు రూ.60లక్షలు విలువ గల నిత్యావసర సరుకులు, కూరగాయల వ్యాపారస్తులకు తోపుడు బండ్లు, అంధులకు, వికలాంగులకు చేతి కర్రలు, పర్మినెంట్ ప్రాజెక్ట్ క్రింద వాటర్ ట్యాంక్‌లు అందచేసారని ఆయన చెప్పారు. నవంబర్ నెలలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుంచి ప్రతి క్లబ్‌లో ఒక బీద విద్యార్థికి రూ.5వేలు చొప్పున కోటి రూపాయలు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా అందచేస్తామని ఆయన చెప్పారు. ఇంటర్నేషనల్ పరంగా ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న సేవా కార్యక్రమాల పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు గంగిశెట్టి గంగాధర జగదీష్‌కుమార్, చిదిరాల లింగయ్య, కడవెండి శ్రీనివాస్, రేగూరి హనుమంతరావు, పోలిశెట్టి శివకుమార్, దోసపాటి వెంకటేశ్వరరావు, వైస్ గవర్నర్ దార నరసింహారావు, క్యాబినెట్ సెక్రటరీ గోళ్ళ రాధాకృష్ణమూర్తి, కోశాధికారి మాశెట్టి వరప్రసాదు, గెల్లా జగన్‌మోహన్‌రావు, దారా మల్లిఖార్జునరావు, గౌరవ అతిథి రేగూరి వాసవి, నేలకొండపల్లి నుంచి హోస్ట్ క్లబ్ సభ్యులు కొత్తా రమేష్, దోసపాటి చంద్రశేఖర్, గెల్లా కృష్ణారావు, కొత్తా కరుణ, కొత్తా వెంకటేశ్వరరావు, కొత్తా రాణి, దోసపాటి వెంకటేశ్వరరావు, దోసపాటి అచ్యుతరామయ్య, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్, డిస్ట్రిక్ ఆఫీసర్స్, రీజియన్ చైర్‌పర్సన్స్, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రంగా గాయాలు

*నేలకొండపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):*



చెరువుమాధారం గ్రామం నందు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామంకు చెందిన పగిడిపత్తి వీరబాబు (45) అనే వ్యక్తికి తీవ్రంగా గాయాలైనాయి. పగిడిపత్తి వీరబాబు బైక్ పై వస్తుండగా అదే సమయంలో ఆటో వచ్చి బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని. తీవ్రంగా గాయపడిన వీరబాబును వైద్యం నిమిత్తం అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):*



కామేపల్లి మండలం తాళ్ళగూడెం పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. అందుకు సంబంధించిన వివరాలు...స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి....ఇల్లందు నుండి ఖమ్మం వెలుతున్న కారు, ఖమ్మం నుండి కారేపల్లి వైపు వెలుతున్న ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో సింగరేణి మండలం చిన్న మడెంపల్లికి చెందిన లకావత్ రాములు గాయపడ్డారు. గాయపడిన అతనికి కామేపల్లి 108 సిబ్బంది బొల్లు లింగమూర్తి, రాయల రామారావులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# ఓబీసీ రిజర్వేషన్ల ప్రధాత బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్

## డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):*



దేశంలో 52శాతం వెనుకబడి ఉన్న ఓబీసీ కులాలకు కమిషన్ చైర్మన్ హోదాలో దేశమంతటా తిరిగి బీసీ కులాలకు జరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలను, అన్యాయాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు అందజేసి 27శాతం రిజర్వేషన్ ఫలాలను అదించిన బిందేశ్వర్‌ప్రసాద్ మండల్ యాదవ్ ఓబీసీ కులాల రిజర్వేషన్ల ప్రధాత అని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఆదివారం పూలమాలలు వేసి మల్లిబాబు యాదవ్ నివాళులర్పించారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం వచ్చి 78సంవత్సరాలు అయినప్పటికి బీసీలు ఇంకా వెనుకబడి ఉన్నారని, బిందేశ్వర్‌ప్రసాద్ మండల్ యాదవ్ చేసిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం దురదృష్టకరమని, ఇకనైనా ఓబీసీలు సంఘటనపై మండల్ ఆశయాలను సాధించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 1918లో ఆగస్టు 25న బీహార్‌లో ఒక జమీందారు కుటుంబంలో జన్మించిన బిందేశ్వర్‌ప్రసాద్ విలాసవంతమైన జీవితం గడపాల్సి ఉన్నప్పటికీ కేవలం ఓబీసీ రిజర్వేషన్ల కొరకు నిరంతరం ఉద్యమించారని, ఈ నేపథ్యంలో బీమార్‌కు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, కమిషన్ చైర్మన్‌గా అత్యున్నత పదవులు అనుభవించినప్పటికీ కేవలం అట్టడుగున ఉన్న పేదల కొరకు బీసీల కొరకు న్యాయం చేయడం కోసం తమ పదవులను కూడా త్యాగం చేసిన ఘనత వారికే దక్కిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బానోత్ నర్సింహనాయక్, శీలం పుల్లయ్య, మేకల మల్లికార్జునరావు, మేకల మహేష్, వెంకటేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బద్దల శేఖర్, అరవ లాలకృష్ణ,చింతల పెద్ద వెంకయ్య, చింతల చిన్న వెంకయ్య, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జస్వికను ఆశీర్వదించిన జాయ్ లూసీ

*కామేపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):*



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సిరిపురపు నర్సింహారావు మనవరాలు మునగలపాటి జస్వికి ఓణీల ఫంక్షన్‌కు గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, మాజీ సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబర్‌రావులు ఆదివారం హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

# తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ కుటుంబానికి పరామర్శ

## అధైర్య పడొద్దు... అండగా ఉంటామని స్పష్టీకరణ

*కామేపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం తాళ్ళగూడెం, కొత్తలింగాల గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పుచ్చకాయల కొమరయ్య, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ్లదశదినకర్మలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగాకొమరయ్య, లక్ష్మీనారాయణల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకటనర్సయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బానోతు నర్సింహనాయక్, ముక్తి సాంబశివరావు, దొడ్డ వేణు, మాలోతు బావ్‌సింగ్, సుమన్ నాయక్, కృష్ణనాయక్, భూక్యా సీతారాములు, శీలం పుల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించేలా తోడ్పాటును అందించాలి

**- పాల్వంచ మినీ స్టేడియంను సందర్శించిన ఐటీడీఏ పీవో రాహుల్**

**పాల్వంచ, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**
జిల్లాలోని వివిధ క్రీడల్లో పాల్గొంటున్న యువ క్రీడాకారులు ప్రతిభ పాటవాలు, నైపుణ్యాలు వెలికితీసి వారికి నచ్చిన క్రీడల్లో ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించడానికి ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. ఆదివారం నాడు పాల్వంచ మినీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఆర్చరీ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 29వ తేదీన మేజర్ ధ్యాన్‌చంద్ ఒలంపిక్ హాకీ క్రీడాకారుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనే యువకులు మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ క్రీడాకారుడిని స్ఫూర్తిగా తీసుకొని మీరు ఏ క్రీడల్లో అయితే పాల్గొంటారో తప్పనిసరిగా మీలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికితీసుకొని పతకాలు సాధించాలని అన్నారు. ప్రతీరోజు





చదువుతోపాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా సాధన చేస్తూ ఉండాలని , మీరు అనుకున్న లక్ష్యం సాధించే వరకు విశ్రమించకూడదని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు, సహజమని, ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహ పడవద్దని, తప్పనిసరిగా గెలవడానికి యువకులు ప్రయత్నింఆలని అన్నారు. ఆర్చరీ అథ్లెటిక్స్‌లలో పాల్గొనే యువకులకు సంబంధిత కోచ్‌లు పిల్లలు ఆడుతున్న విధానాన్ని గమనించి వారికి సలహాలు, సూచనలు ఇచ్చి తప్పనిసరిగా ఆర్చరీ అథ్లెటిక్స్‌లో పాల్గొనే యువకులకు సంబంధిత కోచ్‌లు పిల్లలు ఆడుతున్న విధానాన్ని గమనించి వారికి సలహాలు, సూచనలు ఇచ్చి తప్పనిసరిగా ఆర్చరీ, అథ్లెటిక్స్ విభాగాల్లో పిల్లలందరూ మొదటి స్థానంలో గెలుపొందడానికి వారిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్ మాట్లాడుతూ.. మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని యువ క్రీడాకారులను గుర్తించి అథ్లెటిక్స్‌లో 50 మంది ఆర్చరీలో 40 మంది క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 29న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులు అందజేయడం జరుగుతుందని, యువకులలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పోటీలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్చరీ కోచ్ కల్యాణ్, అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్, హాకీ కోచ్ ఇమాం, టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ యుగంధర్ రెడ్డి, హాకీ అసోసియేషన్ నుంచి ప్రేంకుమార్, జిల్లాలోని క్రీడాకారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్స వమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు జిల్లా స్థాయి సమావేశం

**- పాల్గొన్న బీజేపీ జాతీయ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి**

**కొత్తగూడెం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ కొత్తగూడెంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ సభ్యత్వ నమోదు (జిల్లా కార్యశాల) జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. బీజేపీ జాతీయ నాయకుడు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల పొలిటికల్ ఇంచార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోడీ అధికారం చేపట్టిన నాటి నుంచి భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెల్తున్నారని, రైతులకు పేద మధ్య తరగతి వర్గాల వారికి పలు రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. కరోనా వచ్చినా విపత్కర పరిస్థితుల నుంచి ముందస్తు నిర్ణయాలతో గరీబ్ కల్యాణ్ అన్న యోజన పేరుతో పేద ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 10 లక్షల కోట్లకు పైగా నిధులు అందించి రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించిందని వివరించారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలను కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్‌రెడ్డికి సెంట్రల్ విజిలెన్స్ కమిటీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. కుటుంబ పాలన అవినీతి కుంభకోణాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని విధానాలను ఎండగట్టి దేశం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లాలోని అత్యధిక సభ్యత్వం నమోదు చేసే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ దళిత మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



సెప్టెంబర్ 1న ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభిస్తారని జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 4న మండల కేంద్రాల్లో సెప్టెంబర్ 5న ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయ వంతం చేసేందుకు జిల్లా అధ్యక్షుని సహకారంతో సభ్యత్వ నమోదు కన్వీనర్లు నియోజకవర్గ కన్వీనర్లు రాష్ట్ర నాయ కులు జిల్లా నాయకులుమండల అధ్యక్షులు, మండల కో ఆర్డినేటర్లు శక్తి కేంద్రాల వారీగా ప్రతీ పోలింగ్ బూత్‌లలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జరిగేలా కృషి చేయాలని సూచించారు. అందుకు సంబంధించిన విధివిధానాలను తెలియజేశారు. అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల్లో ప్రతీ నాయకుడు కారర్యకర్తలు పోటీ చేసి వార్డు మెం బర్ నుంచి జెడ్పీటీసీ వరకు గెలిచి ప్రజా ప్రతినిధులు కావా లని సూచించారు. జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ మాట్లాడుతూ... ప్రతీ కార్యకర్త పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచే స్తూ జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయ వంతం చేయాలని అన్నారు. అధికారి ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, తాటిపాముల ఐలయ్య, కుంజా ధర్మా, పైడిపాటి రవీందర్, కొలికపోగు ముసలయ్య, ముస్కు శ్రీనివాసరెడ్డి, బానోత్ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,
భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364